నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
1
శుక్రవారం | మే 17, 2024 | www.navatelangana.com

ఇల్లందలో సెంట్రల్ వాటర్ బోర్డు సభ్యుల బృందం పర్యటన

- దక్షిణ భారతదేశంలో 7 ఉత్తమ జీపీలు ఎంపిక
- సెంట్రల్ వాటర్ బోర్డు సైంటిస్ట్ ఎంఎస్.గౌతమ్



నవతెలంగాణ-వరంగల్

మండలంలోని ఇల్లందలో ఉపాధిహామీ పనుల్లో భాగంగా భూగర్భ జలాల పెంపుకోసం ఇంకుడు గుంతలు, ఫాంపండ్ ఏర్పాటు చేసుకొని నీటినిపొదుపు చేయడం వల్ల భూగర్భ జలాల అడుగంటకుండా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సెంట్రల్ వాటర్ బోర్డు సైంటిస్ట్ ఎంఎస్ గౌతమ్ తెలిపారు. దక్షిణ భారతదేశంలో 7 గ్రామాలు జాతీయస్థాయి వాటర్ అవార్డులకు ఎంపికయ్యాయని అందులో తెలంగాణ రాష్ట్రం లో 6 గ్రామాలు కాగా మరొకటి ఆంధ్రప్రదేశ్‌కు దక్కిందని తెలిపారు. అందులో భాగంగా గురువారం ఇల్లంద గ్రామంలో పర్యటించి ఉపాధి పనులను పరిశీలించారు. ముందుగా గ్రామైక్య సంఘాల మహిళలచే సమావేశం నిర్వహించారు ఉపాధిహామీ పథకం పనులు, నీటి సంరక్షణ, వినియోగం ప్రయోజనాలను అడిగితెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ కౌసల్యాదేవి, తహశీల్దార్ విద్యాసాగర్, ఎంపీడీవో వెంకటరమణ, ఎంపీఈఓధనలక్ష్మి, ఈజీఎస్ విభాగం అధికారులు రమేష్, సురేష్, నాగేష్, రాజు, సుధాకర్, సెర్ప్ సిబ్బంది వేణు, గోలి కొమరయ్య, ఎఫ్ఏ రేణుక, వివోల ప్రతినిధులు అనూష భాను శ్రావణి రజిత స్వప్న వివోఏలు శోభ, స్రవంతి, పద్మావతి, రమ మహిళా సంఘాల ప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు అన్యాయం

- క్వింటాల్‌కు 500 ప్రోత్సాహం ఇవ్వని వైనం
- ఓట్ల కోసమే అడ్డగోలు హామీలు
- రైతు నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది



నవతెలంగాణ-ఖానాపురం

తెలంగాణ రైతాంగానికి మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌పార్టీ రైతులను నడిరోడ్డు మీద నిలబెట్టే పరిస్థితి తీసు కొచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు తీరని అన్యాయం జరుగుతుందని నర్సంపేట మాజీఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న రైతువ్యతిరేక చర్యలను నిరసిస్తూ మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతునిరసన కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. నిరసన కార్యక్రమంలో సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రైతాంగానికి క్వింటాల్‌కు రూ.500 ప్రోత్సాహకం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు ముగిసిన వెంటనే మాట తప్పి కేవలం సన్నానికే రూ.500 ప్రోత్సాహం ఇస్తామని చెప్పి, దొడ్డు రకం ధాన్యానికి ఇవ్వమని రైతులను అన్యాయానికి గురి చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ మంది రైతులు దొడ్డుధాన్యానికి ప్రాధాన్యత ఇస్తారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు అన్ని రకాల ధాన్యాలకు కింటాల్‌కు రూ.500లు ప్రోత్సాహకం అందించి రైతులకు న్యాయం చేయాలని అన్నారు. రైతులకు రైతుబంధు, రైతు భరోసా ఇవ్వక తెలంగాణ రైతాంగానికి తీరని నష్టం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. రైతుల్లో చైతన్యం రావాలని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తున్న తీరు రైతులకు తెలియజెప్పడం కోసమే నిరసన కార్యక్రమాలు చేపట్టామన్నారు.

రాజకీయ లబ్దికోసమే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఒరగబెట్టింది ఏమీలేదని విమర్శించారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు పరిశీలన చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రైతు సోదరులందరికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని ధైర్యంఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ రామస్వామినాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, పిఎసిఎస్ ఛైర్మన్లు, ఎంపిటిసిలు, ఆర్ఎస్ఎస్ కన్వీనర్లు, తాజా మాజీ సర్పంచ్‌లు, క్లస్టర్ బాధ్యులు, గ్రామ పార్టీ భాద్యులు, తదితర రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

పనిప్రదేశంలో ఉపాధి కూలికి గాయం

నవతెలంగాణ-చెన్నారావుపేట



ఉపాధి హామీ కూలీ పాదం పై ప్రమాదవశాత్తు గడ్డపార దిగి తీవ్రంగా గాయమైన సంఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది. పాపయ్యపేట (ఎర్రగడ్డ తండా) గ్రామానికి చెందిన భూక్య స్రవంతి అనే ఉపాధి హామీ కూలీ గురువారం ఉపాధిహామీ పథకం కింద చెరువులో పనులు చేస్తుండగా గడ్డపార ఆమె కాలుపై పడడంతో నర్సంపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ తరలించామని తెలిపారు. పనిప్రదేశంలో గాయపడిన భూక్య స్రవంతికి రోజు వారి కూలి చెల్లించాలని ఎంసీపీఐయు మండల కార్యదర్శి జన్ను రమేష్ డిమాండ్ చేశారు. పని ప్రదేశాలలో కూలీలకు ప్రథమ చికిత్స నిమిత్తం ఎలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ వైద్యశాఖ అధికారులు ఉపాధి హామీ కూలీలందరికీ ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రతీ శ్రమశక్తి సంఘానికి ప్రథమ చికిత్స కిట్లు అందజేయాలన్నారు.

అరూరికి అమ్ముడుపోయిన బీఆర్ఎస్ నేతలు

నవతెలంగాణ-పర్వతగిరి

ఈనెల 13న జరిగిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌లో బీఆర్ఎస్ నాయకుల బండారం బట్టబయలైందని పూర్తిగా అరూరికి అమ్ముడు పోయారని కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు నరకుడు వెంకటయ్య ఘాటు గా విమర్శించారు. వర్ధన్నపేట మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉద్యమకారులం పోరాటాలు చేసాం అని చెప్పుకునే బీఆర్ఎస్ నాయకులు బీజేపీ ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ కు అమ్ముడుపోయి టీఆర్ఎస్ కార్యకర్తల ద్వారా క్రాస్ ఓటింగ్ చేయించడం సిగ్గుచేటన్నారు. వర్ధన్నపేట మండలంలో ఒకటి రెండు గ్రామాలు మినహా అన్ని గ్రామాల్లో టిఆర్ఎస్ నాయకులు ఒక పథకం ప్రకారం బీఆర్ఎస్ కార్యకర్తలను అయోమయానికి గురిచేసి దయాకర్‌రావు చెప్పారంటూ బిజెపికి ఓట్లు వేయించడం విడ్డూరంగా ఉందన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జిగా తానే ఉంటానని ఏ కష్టం వచ్చినా కంటికి రెప్పలా కాపాడుకుంటానని కార్యకర్తలకు నమ్మబలికిన టిఆర్ఎస్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు క్రాస్ ఓటింగ్‌పై స్పందించకపోవడం దారుణం అన్నారు. టిఆర్ఎస్ పేరిట కార్యకర్తలను, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న టిఆర్ఎస్ మండల నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించడం వారి అవివేకానికి నిదర్శనమని విమర్శించారు.

వర్ధన్నపేట మండలంలో టిఆర్ఎస్ బిజెపి ఒక్కటేనని పార్లమెంట్ ఎన్నికతో తేటా తెల్లమైందని, ఇప్పటికైనా ప్రజలు,కార్యకర్తలు గమనించి బీఆర్ఎస్ నాయకులకు తగిన బుద్ధి చెప్పాలని వెంకటయ్య కోరారు.

పార్టీ శ్రేణుల కృషి అభినందనీయం

నవతెలంగాణ-చెన్నారావుపేట

పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ మద్దతుగా గ్రామాల్లో విస్తృతస్థాయిలో ప్రచారం నిర్వహించడమే కాకుండా పోలింగ్ ప్రశాంతంగా జరగడానికి దోహదపడ్డ పార్టీ జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, పార్టీ ప్రజా ప్రతినిధులకు, మండల, బ్లాక్ అధ్యక్షులకు, కార్యదర్శులకు, వర్కింగ్ ప్రెసిడెంట్‌లకు, బూత్, క్లస్టర్ ఇన్చార్జిలతోపాటు పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలకు జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి బుధవారం కృతజ్ఞతలు తెలిపారు.

నగరంలో దంచి కొట్టిన వాన

నవతెలంగాణ-వరంగల్

నగరంలో గురువారం సాయంత్రం 6.30 గంటలనుండి రాత్రి 8.30 గంటల వరకు ఉరుముల మెరుపులు, గాలి దుమారంతో సుమారు రెండు గంటలపాటు వర్షం దంచి కొట్టింది. వివిధ పనుల నిమిత్తం వెళ్లిన ప్రజలు 2గంటల పాటు ఎక్కడి అక్కడనే ఉండిపోయారు. లక్ష్మీ గణపతి కాలనీ, కాశిబుగ్గ సర్కిల్, డీ మార్ట్, బట్టల బజార్, హనుమకొండ చౌరస్తా, ములుగు రోడ్డు వంటి పలు ప్రాంతాల్లో వర్షపు నీళ్ళు డ్రైనేజీ లో ఎక్కువ చేరడంతో మురుగు నీరురోడ్లపైచేరడంతో వాహనదారు లకు అంతరాయం ఏర్పడింది. చాకలి ఐలమ్మ నగర్ ఇండ్లలోకి వర్షపు నీరు రావ డంతో కాలనీ వాసులు ఇబ్బందులు పడ్డారు.దంచి కొట్టిన వానకు పలు కాలనీలో మూడు గంటలపా టు విద్యుత్ సరఫరా నిలిపివేశారు.

హన్మకొండలో తగ్గిన ధాన్యం కొనుగోళ్లు... భారీ వ్యత్యాసం

- అధికంగా కొనుగోలు చేసిన వ్యాపారులు
- గత ఏడాది 1,30,935 మెట్రిక్ టన్నులు
- నేడు 57,169 మెట్రిక్ టన్నులు



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

హన్మకొండ జిల్లాలో రబీ సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లు గణనీయంగా తగ్గాయి. గత ఏడాది రబీలో 150 కొనుగోలు కేంద్రాల్లో 1లక్షా30వేల935మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయగా, ఈ ఏడాది ఇప్పటి వరకు కేవలం 57 వల 169మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేశారు. 73 వేల 766 మెట్రిక్ టన్ను ధాన్యాన్ని తక్కువగా కొనుగోలు చేసినట్లు స్పష్టంగా కనిపిస్తుంది. ఈ ఏడాది రబీలో జిల్లాలో 129 కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే కొనుగోలు చేశారు. 57వేల169 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేశారు. ఒకవైపు అకాల వర్షాలు కురిసి ధాన్యం తడిసి రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటుండగానే వాతావరణ శాఖ నైరుతి రుతుపవనాలు మే మాసాంతంలో రాష్ట్రాన్ని తాకే అవకాశముందని ప్రకటించడంతోకొనుగోలు కేంద్రాలు మూతపడే అవకాశం కనిపిస్తుంది. గత రబీతో పోల్చితే ఈ రబీలో రాష్ట్ర ప్రభుత్వం హన్మకొండ జిల్లాలో చాలా తక్కువ ధాన్యాన్ని కొనుగోలు చేసింది. ప్రైవేటు వ్యాపారులే ధాన్యాన్ని పెద్ద ఎత్తున కొనుగోలు చేసినట్లు అధికారుల నివేదికలతో స్పష్టమైంది.

హన్మకొండ జిల్లాలో రబీ సీజన్‌లో 160 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినా, 129 కేంద్రాల్లో మాత్రమే ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటి వరకు 57 వేల 169 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇందులో మరో 603మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లులకు తరలించాల్సి వుంది. అకాల వర్షాలు పడుతుండడంతో ఈ ధాన్యం తడిసే అవకాశాలు అధికంగా వున్నాయి. 12 వేల 713 మంది రైతుల నుండి కేంద్రాల్లో ధాన్యాన్ని కొనుగోలు చేశారు. వీరికి గాను రూ.125.89 కోట్లను వారికి చెల్లించాల్సి వుండగా, ప్రస్తుతం రూ.106.65 (93.53శాతం)కోట్లను చెల్లించారు.

కొనుగోళ్లలో తగ్గుముఖం

హన్మకొండ జిల్లాలో గత రబీకి, ఈ రబీకి ధాన్యం కొనగోళ్లలో తగ్గుముఖం స్పష్టంగా కనిపిస్తుంది. గత రబీ సీజన్‌లో ఐకేపీ ద్వారా 52 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల నుండి 1 లక్షా 67 వేల 924 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలనేది లక్ష్యంగా అధికారులు నిర్ణయించారు. 8,336 మంది రైతుల నుండి గ్రేడ్ ఎ రకం ధాన్యాన్ని 27 వేల 604 మెట్రిక్ టన్నులు, కామన్ రకం ధాన్యాన్ని 11 వేల 686 మెట్రిక్ టన్నులు, మొత్తంగా 39 వేల 291 మెట్రిక్ టన్నులను కొనుగోలు చేశారు. 98 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా 20 వేల 81 మంది రైతుల నుండి గ్రేడ్ ఎ రకం ధాన్యాన్ని 65 వేల 360 మెట్రిక్ టన్నులు, కామన్ రకం ధాన్యాన్ని 26 వేల 283 మెట్రిక్ టన్నులు, మొత్తంగా 91 వేల 643 మెట్రిక్ టన్నులను కొనుగోలు చేశారు. గత రబీలో మొత్తంగా 28 వేల 447 మంది రైతుల నుండి కొనుగోలు చేసిన 1 లక్షా 30 వేల 935 మెట్రిక్ టన్నులకుగానురూ.268.96 కోట్లను రైతులకు చెల్లించారు.

73 వేల 766 మెట్రిక్ టన్నుల తగ్గుదల

ప్రస్తుత రబీలో గత ఏడాదితో పో ల్చితే హన్మకొండ జిల్లాలో 73 వేల 766 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తక్కువగా కొ నుగోలు చేశారు. ఈ రబీ సీజన్‌లో జిల్లా లో ఐకెపి నుండి 39, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా 90 కేంద్రాలను ఏర్పాటు చేశారు.

ఈ కేంద్రాల ద్వారా గ్రేడ్ ఏ రకం ధాన్యాన్ని 54 వేల 669 మెట్రిక్‌టన్నులు, కామన్‌రకం 2,500 మెట్రిక్ టన్నులు, మొత్తంగా 57 వేల 169 మెట్రిక్ టన్నులను కొనుగోలు చేశారు. ఇందులో మరో 603 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కేంద్రాల నుండి మిల్లులకు తరలించాల్సి వుంది. ఈ తరలింపులో జాప్యం జరిగితే అకాల వర్షాలకు ధాన్యం తడిసి నాణ్యత దెబ్బతినే ప్రమాదం లేకపోలేదు.

రూ.125.98 కోట్లకు రూ.106 కోట్ల చెల్లింపు

ఈ రబీలో ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యానికి గాను రూ.125.98 కోట్లను రైతులకు చెల్లించాల్సి వుండగా, ప్రభుత్వం రూ.106 కోట్లను మాత్రమే చెల్లించింది. మరో రూ.19.33 కోట్లను రైతులకు చెల్లించాల్సి వుంది. గత ఏడాది పెద్దఎత్తున ధాన్యాన్ని కొనుగోలు చేసిన ప్రభుత్వం ఈసారి పెద్దఎత్తున కొనుగోలు చేయలేదన్నది స్పష్టంగా కనిపిస్తుంది. గత ఏడాది రబీతో పోల్చితే సుమారు 73 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తక్కువగా కొనుగోలు చేసినట్లు అధికారుల నివేదికల ద్వారా బహిర్గతమైంది.

అదేవిధంగా గత రబీలో రూ.268.96 కోట్లను రైతులకు చెల్లించిన ప్రభుత్వం ఈ రబీలో కేవలం రూ.125.98 కోట్లను మాత్రమే చెల్లించాల్సి వుండగా, ప్రస్తుతం రూ.106 కోట్లను చెల్లించడం గమనార్హం.

స్ట్రాంగ్ రూములను పరిశీలించిన కలెక్టర్ ప్రావీణ్య





నవతెలంగాణ-వరంగల్

వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని స్ట్రాంగ్ రూములను గురువారం రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సందర్శించి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల్లో వినియోగించి భద్రపరిచిన ఈవీఎంలు, ఎన్నికల సామగ్రి, స్ట్రాంగ్ రూములకు సంబంధించిన లాగ్బుక్, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద ఉన్న సీసీ కెమెరాల పర్యవేక్షణకు సంబంధించిన వాచ్ రూమ్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలసంఘం ఆదేశాల ప్రకారం ఏనుమాముల మార్కెట్ యార్డులో స్ట్రాంగ్ రూమ్‌లకు ప్రక్కన ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసి ఆయా స్ట్రాంగ్ రూముల సీసీటీవీ కవరేజ్ ఎల్ఈడీ స్క్రీన్‌లపై ప్రదర్శిస్తున్నామన్నారు.

పారదర్శకంగా, అత్యంత కట్టుదిట్టమైన భద్రతతో జూన్ 4న ఓట్ల లెక్కింపు జరిగే వరకు దృశ్యాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రతిరోజు సహాయ రిటర్నింగ్ అధికారులు స్ట్రాంగ్ రూములను సందర్శించి భద్రత తదితర అంశాలను పరిశీలించి నివేదించాల్సిందిగా కోరడం జరిగిందన్నారు. స్ట్రాంగ్ రూమ్ 24 గంటలు సాయుధ బలగాల రక్షణలో ఉంటుందని సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతరం కంట్రోల్ రూమ్‌లో పర్యవేక్షించబడుతుందన్నారు. స్ట్రాంగ్ రూములకు సీసీటీవీ కవరేజ్‌తో సహా భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించడానికి గెజిటెడ్‌స్థాయి అధికారులతో పాటు పోలీస్ అధికారులు 24 గంటలు షిఫ్ట్ ల వారిగా డ్యూటీలో ఉంటారన్నారు. ప్రతి స్ట్రాంగ్ రూంకు ఒకగార్డ్ ఉంటారని, వారిచే లాగ్ బుక్ నిర్వహించబడుతున్నదని, స్ట్రాంగ్ రూం ఆవరణ లో ఎవరికి అనుమతి ఉండదని,అభ్యర్థులు వారి తరపున వచ్చే ఏజెంట్‌లకు ప్రత్యేక రూం ఏర్పాటు చేసి అక్కడ వరంగల్ పార్లమెంట్‌కు చెందిన 7అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన స్ట్రాంగ్‌రూముల సీసీ ఫుటేజీలను పెద్ద తెరలు (స్క్రీన్ లు)ఏర్పాటు చేసి ప్రదర్శించడం జరుగుతున్నదని తెలిపారు. అభ్యర్థులు వారి ఏజెంట్లు 24 గంటలు ఆ ఫుటేజీ లను చూడవచ్చునని (పరిశీలించవచ్చునని), పోలీసుల సమక్షంలో ఇన్నర్ పెరిమీటర్ వరకు వారికి పోలీస్ ఎస్కార్ట్ తో పరిశీలించవచ్చని, ఈ విషయంలో ఎలాంటి సందేహాలు అవసరం లేదని ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రంజిత్, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-పర్వతగిరి

కేంద్ర ప్రభుత్వ ఇన్సూరెన్స్ పథకాలను ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని కెనరా బ్యాంక్ మేనేజర్ అన్నారు. మండలంలోని అన్నారం షరీఫ్ పరిధిలోని మొత్యాతండాకు చెందిన బాదావత్ నరేష్ గత కొంతకాలం క్రితం మృతి చెందాడు.అతను కెనరా బ్యాంక్ అన్నారం షరీఫ్ శాఖలో అకౌంట్ కలిగి ఉండి, కేంద్ర ప్రభుత్వం అందించే ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి బీమాయోజన పథకంలో రూ. 436 లు చెల్లించి బీమా చేయించుకున్నాడు. ఆ ఇన్సూరెన్స్‌కు సంబంధించిన బీమాసొమ్ము రూ.2లక్షలు బ్యాంకు మేనేజర్ రవికిరణ్ గురువారం నామిని బాదావత్ మమతకు అందించారు. ఈ సందర్భంగా మేనేజర్ రవికిరణ్ మాట్లాడుతూ బ్యాంక్ ఖాతా కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వం అందించే ఇన్సూరెన్స్ పథకాలైన ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాల్లో అతితక్కువ ప్రీమియంతో చెల్లించి సభ్యులుగా చేరాలని ఈ ఇన్సూరెన్స్ పథకాల వల్ల సహజ మరణం చెందినట్లయితే రూ.2 లక్షలు, ప్రమాద మరణం సంభవించినట్లయితే సురక్ష బీమా యోజన పథకం ద్వారా బీమా రూ.2లక్షలు కేంద్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ పథకాలను బ్యాంక్ అకౌంట్ కలిగిన 18 నుంచి 70ఏళ్ల వయసు కలిగిన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. బ్యాంకులు అందించే ఏపీవై, సుకన్య సమృద్ధి యోజన పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ మహేష్, క్లర్క్ తిరుపతి బ్యాంక్ సిబ్బంది రామస్వామి, రమాదేవి, అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు కమలాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీసీఐ కొనుగోలు సెంటర్లు ప్రారంభించాలి : రైతు సంఘం



నవతెలంగాణ-కాశిబుగ్గ

సీసీఐ కొనుగోలు సెంటర్లు వెంటనే ప్రారంభించి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్ అన్నారు. గురువారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సిసిఐ వరంగల్ బ్రాంచ్ మేనేజర్ అర్జున్ దావేను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు పండించిన పత్తి మద్దతు ధర రూ.7,020 ఉండగా,ప్రైవేట్ వ్యాపారులు రైతులు మార్కెట్ కు తీసుకు వచ్చిన పత్తిని మద్దతు ధర కన్నా తక్కువ ధరకే కొనుగోలు చేస్తుండడం వల్ల రైతులు క్వింటాకు రూ.500 నుండి వెయ్యి రూపాయల వరకు నష్టపోతున్నారని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సిసిఐ వ్యవసాయ మార్కెట్లలో కొనుగోలు సెంటర్లు ప్రారంభించి రైతులను ఆదుకోవాలని అన్నారు.

కాగా రైతు సంఘం నాయకుల వినతి పై స్పందించిన సిసిఐ వరంగల్ బ్రాంచ్ మేనేజర్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో కొనుగోలు సెంటర్ ప్రారంభిస్తామని హామీ ఇచ్చినట్లు శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య, ఉపాధ్యక్షుడు ఊరటి హంసల్ రెడ్డి, కోశాధికారి సిరుల రవీందర్, జయపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

- జెడ్పీ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్



నవతెలంగాణ-పర్వతగిరి

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు ఎన్నికల మేనిఫెస్టో లో పొందుపరిచిన హామీలను తీరాఅధికారంలోకి వచ్చాక స్మరించిందని, అమలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని హనుమకొండ జెడ్పీ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ విమర్శించారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో అంబేద్కర్ చౌరస్తా రహదారిపై తెలంగాణ రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక చర్యలకు నిరసనగా వర్ధన్నపేట నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ధర్నారాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మారపెల్లి సుధీర్ కుమార్ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలు ముగిసిన తెల్లారే వరిధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 లు బోనస్ చెల్లిస్తానని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు సన్నవడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి వంచించడం, మోసం చేయడం, దగా చేయడమేనని పేర్కొన్నారు. రాష్ట్రంలో 90శాతం రైతులు దొడ్డు వడ్లనే పండిస్తారని ఈ విషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇట్లా ఎట్లా ప్రకటిస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం ద్వారా తెలంగాణ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి వంచించిందన్నారు. ఓట్లు డబ్బాలో పడంగనే కాంగ్రెస్ వాళ్లకు రైతుల అవసరం తీరిందన్నారు. అందుకే నాలిక మల్లేసి ఎప్పటి మాదిరిగానే నయవంచనకు పూనుకున్నారన్నారు. ఇదే సన్న వడ్లకు మాత్రమే అనే మాట ఎన్నికలకు ముందు గనుక చెప్పింటే కాంగ్రెస్ పార్టీని రైతులు ప్రజాక్షేత్రంలో నిలిపేవారన్నారు. రైతుబంధు, రైతుభరోసా పూర్తిస్థాయిలో ఇవ్వకుండా రైతాంగాన్ని అన్నిరకాలుగా కాంగ్రెస్ మోసం చేస్తున్నదని దుయ్యబట్టారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం బిక్షపతి, మున్సిపల్ వైస్‌చైర్మన్ కోమాండ్ల ఎలేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ గుజ్జ సంపత్‌రెడ్డి, గుజ్జ గోపాల్‌రావు, చింతల యాదగిరి, బీఆర్ఎస్ హసన్‌పర్తి, పర్వతగిరి, వర్ధన్నపేట మండల అధ్యక్షులు బండి రజినికుమార్, జితేందర్ రెడ్డి, తూళ్ల కుమార స్వామి, ఎంపిటిసి బోయినపల్లి సోమేశ్వర్‌రావు,నాయకులు తక్కళ్లపెల్లి చందర్‌రావు, కరిమిళ్ల దుర్గారావు, రాజమణి, చిలువేరు కుమారస్వామి, బోట్ల భాస్కర్, పిట్టల రాజు, పంజా మహేష్, దేవేందర్, మాజీసర్పంచ్‌లు, ఎంపీటీసీలు, భారీగా బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-వరంగల్

ఆపదలో ఉన్న బాలబాలికలను రక్షించిన బాలలు, స్వచ్ఛంద సంస్థల బాధ్యుల నుంచి ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వరంగల్ జిల్లా సంక్షేమ అధికారి హైమావతి తెలిపారు. నూతన ఆవిష్కరణలు, అసాధారణ ప్రతిభా పాట వాలు, ఆటలు, కళలు, సాహిత్యం, సామాజిక సేవ, ధైర్యసాహసాలు తదితర అంశాల్లో అవార్డులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవార్డుల కోసం 5 నుంచి 18 ఏళ్లలోపు బాలబాలికలు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇక స్వచ్ఛంద సంస్థలైతే ఏడేళ్లు ఆపైన బాలబాలికల తరపున పనిచేస్తూ వారి జీవితాల్లో మార్పు తీసుకొచ్చిన వారై ఉండాలన్నారు. అర్హులైన వారు https://awards.gov.in వెబ్ సైట్‌లో జూలై 31లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ గీసుకొండ



మండలంలోని కొమ్మల గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఈర్ల ప్రవీణ్ సోదరుడు ఈర్ల నరేష్ కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ జిల్లా నాయకులు అల్లం బాలకిషోర్‌రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కొమ్ము శ్రీకాంత్,మండల ఉపాధ్యక్షులు అధ్యక్షులు జన్ను రమేష్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ నాగారపుస్వామి, ఊకల్ సొసైటీ డైరెక్టర్ మేకల రాజ్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శి అరకట్లసాయి, మర్రిక్రాంతి, మారబోయిన అశోక్, జన్ను నరేష్, మహేందర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమును పరిశీలించిన బల్దియా కమిషనర్ అశ్వినీ తానాజీవాకడే





నవతెలంగాణ-వరంగల్

వరంగల్ ఏనుమాముల అగ్రికల్చర్ మార్కెట్ యార్డులోని స్ట్రాంగ్ రూము ను గురువారం ఏఆర్ఓ, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీవాకడే సందర్శించారు. ఈ సందర్భంగా ఏఆర్ఓ 15-వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధి వరంగల్ (తూర్పు) అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించి ఎన్నికలలో వినియోగించి భద్రపరిచిన ఈవీఎంలు, ఎన్నికల సామగ్రి, స్ట్రాంగ్ రూములకు సంబంధించిన లాగ్బుక్, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద ఉన్న సీసీ కెమెరాల పర్యవేక్షణకు సంబంధించిన వాచ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ ఆఫీసర్ ఆదేశం మేరకు పరిశీలించడం జరిగిందని ఎన్నికల కౌంటింగ్ ముగిసే వరకు స్ట్రాంగ్ రూం ల వద్ద కట్టుదిట్ట మైన భద్రత కొనసాగుతున్నదని, స్ట్రాంగ్ రూంల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసి అన్ని కెమెరా లను క్రోడీకరించి పెద్ద తెర ల ద్వారా ప్రదర్శించడం జరుగుతుందన్నారు. వివిధ రాజకీయ పక్షాలు అనుమతి పొంది స్ట్రాంగ్ రూంల వద్ద ఈ విఎంలకు కల్పించిన భద్రత ను పరిశీలించవచ్చునని తెలిపారు. ఏఆర్ఓ వెంట తహశీల్దార్ ఇక్బాల్, సిఐ పులి రమేష్, ఆర్ఐ జలపతి రెడ్డి తదితరులు ఉన్నారు.

నిబంధనల మేరకే భవన నిర్మాణ అనుమతులు

- బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే



నవతెలంగాణ-వరంగల్

హన్మకొండ పరిధి లో భవన నిర్మాణ స్థలాలను క్షేత్ర స్థాయి పరిశీలన...

నిబంధనల మేరకే భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా గురువారం హన్మకొండ పరిధి లోని బాలసముద్రం, పోస్టల్‌కాలనీ, ప్రకాష్‌రెడ్డిపేట తదితర ప్రాంతాల్లో పర్యటించి భవన నిర్మాణ అనుమతుల స్థలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ వెంకన్న, టిపిఓ లు సుష్మ, బషీర్ తదితరులు పాల్గొన్నారు

విత్తన శుద్ధితో పంటల అభివృద్ధి

- రైతుకు అధిక లాభాలు

నవతెలంగాణ-హసన్‌పర్తి



విత్తన శుద్ధితో పంటల అభివృద్ధి సాధ్యమని ఎస్సార్ విశ్వవిద్యాలయం ఎంటమాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాథోడ్ లాల్‌సింగ్ అన్నారు. మండలంలోని అనంతసాగర్ ఎస్సార్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాథోడ్ లాల్‌సింగ్ రైతులకు పలు సూచనలు చేస్తూ విత్తన శుద్ధితో పంటల అభివృద్ధిపై వివరించారు. విత్తన శుద్ధి చేయడం వల్ల మొలకశాతం పెరగడంతో పాటు విత్తనం, నేల ద్వారా సంక్రమించే వ్యాధులను నియంత్రించవచ్చన్నారు. మొలక దశలో ఆశించే రసం పీల్చే పురుగులతో పాటు వివిధరకాల తెగుళ్ల నుంచి ఉపశమనం లభిస్తుందని తెలిపారు. రైజోబియంతో విత్తనశుద్ధి చేయడం వల్ల పప్పు జాతి పంటలలో ఎక్కువ కణుపులు రావడంతో పాటు నిలువ సమయంలో ఆశించే చాలా రకాల నిల్వ పురుగుల బెడదను తట్టుకొని అధిక రోజుల నిల్వ చేసుకోవచ్చని తెలిపారు. భూమిలో కాని మొక్కలకు గాని మందు చల్లడం కంటే విత్తన శుద్ధి చేయడం చాల మెరుగైనదని తెలిపారు. విత్తనశుద్ధి చేయడం వల్ల భవిష్యత్తులో పిచికారి చేసే మందుల ఖర్చు, కూలీల ఖర్చుతో పాటు శ్రమను తగ్గించుకోవచ్చన్నారు. దీని వల్ల పంట దిగుబడి పెరగడంతో పాటు పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించుకోవచ్చన్నారు.

శిలీంద్ర, కీటక నాశిని మందులతో విత్తన శుద్ధి చేసే పద్ధతి

విత్తనానికి సరిపడే శిలీంద్ర, కీటక నాశిని మందులను సిఫారసు చేసిన మోతాదును తీసుకొని విత్తనంను ఒక పాలిథిన్ షీట్‌పై విస్తరించి సిఫారసు చేయబడిన మందులను విత్తనంపై పోయాలన్నారు. విత్తనానికి మందును బాగా కలిపి 2 నుంచి 3గంటల పాటు నీడలో ఆరబెట్టిన తరువాత పొలంలో విత్తుకోవాలన్నారు. విత్తనశుద్ధికి జీఎస్‌పీ పీసీటీ-410,వార్డెన్, ఎలక్ట్రాన్, బాస్టిన్-50, గౌచో మొదలైనవి ఉపయోగించుకో వచ్చన్నారు.

క్రీడలతోనే మానసిక ప్రశాంతత

- కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్



నవతెలంగాణ-హసన్‌పర్తి

క్రీడలతోనే శారీరకదారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతత సాధ్యమని కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్‌అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఉచిత బాక్సింగ్ వేసవి శిక్షణ శిభిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉచిత బాక్సింగ్ వేసవి శిక్షణశిబిరానికి దాతల నుంచి వస్తున్న స్పందన అభినందనీయమన్నారు. బాక్సింగ్ క్రీడాకారుల కోసం కాయిత యాదగిరిరెడ్డి కుమారుడు నిరంజన్‌రెడ్డి బాక్సింగ్ పంచింగ్ బ్యాగ్‌లతో పాటు రెండుజతల పంచింగ్ గ్లౌస్‌ని స్పాన్సర్ చేయడం సంతోషదాయకమన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ పీటీసీ సీఐ ఎం.శ్రీనివాస్, స్థానిక కార్పోరేటర్ శివకుమార్‌లు బాక్సింగ్ కిట్‌ను ప్రారంభించి క్రీడాకారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ శిభిరం నిర్వాహకుడు, కోచ్ శీలం పార్థసారధి, సీనియర్ బాక్సర్ పి.స్వామి, చుక్కబాబు, వెంకన్న, శీలం వంశీ, రమేష్, క్రీడాకారులు బొనగాని రమేష్, గడ్డం వెంకన్న, పండరినాథ్ బాలు, పోతరాజు విన్నర్‌స్వామి, చెన్నూరి శ్రీనివాస్, ప్రసాద్, బైసన్,మాటేటి కుమారస్వామి, రమేష్, క్రీడాపోషకులు తదితరులు పాల్గొన్నారు.

ధూప, దీప, నైవేద్య అర్చక సంఘం కమిటీ

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూర్, దామెర ఉమ్మడి మండలాల ధూప దీప నైవేద్య అర్చక సంఘం కమిటీ ఎన్నిక మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ ఎన్నికకు తెలంగాణ ధూప, దీప, నైవేద్య సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు శ్రీ దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆదేశాలతో ఆత్మకూరు మండల కేంద్రము లోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఆత్మకూరు, దామెర మండలాల సంయుక్త సమావేశంను నిర్వహించారు. సంయుక్త మండల కమిటీ అధ్యక్షులు శ్రీ కొలనుపాక వీరమల్లయ్య, ప్రధాన కార్యదర్శులు లేదాల్ల శ్రీనివాసులు, కొట్టూరి సుధీర్ కుమార్, కోశాధికారి ఆరుట్లమాధవ మూర్తిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ నియామకానికి సహకరించిన రెండు మండలాల ధూప దీప నైవేద్య అర్చకులకు నూతన కమిటీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షుడు తుమ్మల మధుకర్ శర్మ, రాష్ట్ర సహాయ కార్యదర్శి వచ్చునూరి రవీందర్ శర్మ, జిల్లా అధ్యక్షుడు సిద్ధాంతి గణేష్ కుమార్, పరకాల డివిజన్ అధ్యక్షుడు కొలనుపాక భాస్కర శాస్త్రి, రెండు మండలాల అర్చకులు పాల్గొన్నారు.



నాలా పనులు జూన్ 15 వరకు పూర్తి చేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్



నవతెలంగాణ-సుబేదారి

నయీంనగర్ నాలాతోపాటు నాలాపైన ఉండే వంతెనల అభివృద్ధి నిర్మాణ పనులను జూన్ 15 నాటికి పూర్తి చేసేవిధంగా అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్‌హాల్లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ రాధిక గుప్తాలతో కలిసి నయీమ్ నగర్ నాలా నిర్మాణ పనుల పురోగతి, చేపట్టాల్సిన చర్యలపై రెవెన్యూ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, టౌన్‌ప్లానింగ్, ఇరిగేషన్, సర్వే విభాగం, ఇతరశాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని గురువారం నిర్వహించారు.

నాలా అభివృద్ధి పనుల పురోగతి, ఎప్పటి వరకు అభివృద్ధి పనులను పూర్తి చేస్తారనే వివరాలతో పాటు నిర్మాణ పనులలో ఎదురవుతున్న ఇబ్బందులపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ నాలా అభివద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నాలా అభివద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎన్నికలు ముగిసినందున ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వాటిని వెంటనే పరిష్కరించి నాలుగైదు రోజుల్లో నిర్మాణ పనులను ఎక్కడా కూడా ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని ఆదేశించారు.

నాలా పనులకు సంబంధించి సర్వే పూర్తి చేయాలన్నారు. మూడు రోజుల్లో సర్వే పనులను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. సర్వే అనంతరం ఈ పనులపై మరోసారి సమీక్షా సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఈఈ రాజయ్య, టౌన్ ప్లానింగ్ అధికారి వెంకన్న, ఇరిగేషన్ ఈఈ ఆంజనేయులు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మఆదర్శ పాఠశాల పనుల్లో వేగం పెంచండి : కమిషనర్

నవతెలంగాణ-వరంగల్



అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్లో వేగం పెంచాలని బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నా రు.గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్‌లో హన్మకొండ జిల్లా పరిధిలోగల అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్‌పర్సన్లు, ప్రధానోపాధ్యాయులు ఇంజనీరింగ్ అధికారుల తో పాఠశాలల్లో చేపట్టబడి కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కమీషనర్ పాల్గొని సమర్ధవంతంగా నిర్వహించుట కు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏఈ ల వారిగా పాఠశాలల్లో చేపట్టిన అభివద్ధి పనుల ను సమీక్షిస్తూ పాఠశాలల్లో పెండింగ్‌లోఉన్న (మైనర్) చిన్న పనులైన ఎలక్ట్రిఫికేషన్ మరుగు దొడ్ల మరమత్తులు తదితర పనులను త్వరితంగా పూర్తి చేయాలని, ఇంకను అభివృద్ధి పనులు ప్రారంభించని పాఠశాలు తక్షణమే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ప్రభుత్వం ఇట్టి పనులకు అత్యంత ప్రాధాన్యతను కల్పించి ప్రభుత్వ పాఠశా లల్లో మౌలిక వసతులు కల్పించాలన్న ఉద్దేశంతో ముందస్తుగా 25 శాతం నిధులను అందజేసి పనులు పూర్తి చేయాలని ఆదేశించడం జరిగిందని, ఇప్పటికే మైనర్ పనులు పూర్తి చేసిన వారికి కూడా వెంట నే బిల్లులు చెల్లించేలా అధికారులను ఆదేశించడం జరిగిందని, చైర్‌పర్సన్ లు పాఠశాలల ప్రధానోపాధ్యాయుల మధ్య సమన్వయం ఉన్నపుడే పనులు వేగవంతం గా పూర్తి అవుతాయని, పాఠశాల ల్లో పనులను పూర్తి చేయడానికి బల్దియా తరపున ఇంజనీరింగ్ అధికారులు సాంకేతిక సహకారం అందజేస్తారని, పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని, బాధ్యతాయుతంగా వ్యవహరించి పాఠ శాలలు ప్రారంభం అయ్యేలోగా మొత్తం పనులను పూర్తి చేయాలని కమీషనర్ అన్నారు.

ఈ కార్యక్ర మం లో టిపిఆర్ఓ కోలా రాజేష్ కుమార్, ఈఈ లు రాజయ్య, సంజయ్ కుమార్, డిఈ లు రవికుమార్, సంతోష్ బాబు, శివానంద్, అజ్మీరా శ్రీకాంత్, టిఎం సి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వార్డు ఆఫీసర్ల పాలనకు జాప్యం ఎందుకో..!?



- మూడు నెలల క్రితం పూర్తయిన శిక్షణ
- పోస్టింగ్‌ల కోసం ఎదురు చూపులు
- క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోని విధులు

నవతెలంగాణ-వరంగల్

బల్దియాలో కొత్తగా వార్డ్ ఆఫీసర్లను వార్డుల్లో తీసుకోవాలని, వారికి శిక్షణ ఇచ్చి మూడు నెలలు అయినప్పటికీ ఇప్పటివరకు అధికారికంగా పోస్టింగ్‌లు ఇవ్వడంలో జాప్యం అవుతుందని పలువురు వార్డు ఆఫీసర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో గత ఏడాది వార్డ్ ఆఫీసర్లను నియమించడం వల్ల క్షేత్రస్థాయిలోఉన్న సమస్యలు పరిష్కారం దిశగా ముందుకెళుతున్నాయనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రంలో రెండవ రాజధాని అనుకుంటున్న వరంగల్ గొప్ప పేరు ప్రఖ్యాతలు ఉండటం వల్ల వరంగల్ లో వార్డ్ ఆఫీసర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయం ప్రభుత్వం తీసుకో వడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉంటే ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం 25 జనవరి 2024న వార్డ్ ఆఫీసర్లను నియమించేందుకు సర్క్యులర్ ను జారీ కూడా చేసింది. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66 డివిజన్లో వార్డ్ ఆఫీసర్లను ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో ప్రతివార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందించేందుకు వార్డ్ ఆఫీసర్లు ముఖ్యపాత్ర పోషించాలనే ఉద్దేశంతో బల్దియా పరిధిలోని ప్రభుత్వ బిల్ కలెక్టర్లను 34 మందిని వార్డ్ ఆఫీస ర్లుగా ప్రభుత్వం పునరూప కల్పన చేశారు.

అదేవి ధంగా వారికి సంబంధించిన విధుల గురించి శిక్షణ పూర్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జీవో నంబర్ 236 ఎంఏయుడి ప్రకారం వార్డ్ ఆఫీసర్లకు జాబ్‌చార్ట్ కోసం బల్దియాలోని 34మంది బిల్ కలెక్టర్లను వార్డ్ ఆఫీసర్లుగా పున:రూపకల్పన చేసి ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేయడం జరిగింది. వీఆర్ఏలకు శిక్షణ మూడునెలల క్రితమే పూర్తి అయినది. ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం తమకు కేటాయించిన డివిజన్ లో 16 విధులను నిర్వర్తించాల్సిన పూర్తి బాధ్యత వార్డ్ ఆఫీసర్లదే కాబట్టి ప్రభుత్వం సంక్షేమ పథకాలు తో పాటు రోజువారి చెత్తసేకరణ చేసే విధంగా పర్య వేక్షణ చేస్తూనే, ప్రైవేట్ మార్కెట్లు, చికెన్ సెంటర్లలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేట ట్లు చూడాలి. వార్డ్ ఆఫీసర్లు నగరంలో ప్లాస్టిక్ నియంత్రణ చర్య లు చేపట్టాలి.స్ట్రీట్ లైట్స్, తాగు నీటి సరఫరా అయ్యేవిధంగా చూడడంతో పాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందే విధంగా చూడాలి. పెన్షన్స్ ఇతర సంక్షేమ పథకాలు అమలు అవుటకు వార్డ్‌ఆఫీసర్ల బాధ్యత తీసుకోవాలి. అర్బన్ లోకల్ బాడీస్‌లో అసెస్‌మెంట్, అన్‌అస్సెస్‌మెంట్ ప్రాపర్టీస్ పన్ను వసులు చేయడంతో పాటు ప్రతి రోజూ వార్డులను పర్యవేక్షించే బాధ్యత చేపట్టాలని వార్డ్ ఆఫీసర్లను తీసుకున్నారు.

క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తే ప్రధాన కార్యాల యాల కు వచ్చే అవసరం ఉండదని వార్డ్ ఆఫీసర్ల ను తీసుకోవాలనే నిర్ణయం మంచిదైనప్పటికీ ఇప్పటి వరకు వార్డ్ ఆఫీసర్లకు విధులను కేటాయించే విషయంలో జాప్యం కావడం వల్ల శిక్షణ పొందిన వార్డ్ ఆఫీసర్లు తమకు పోస్టింగ్ లో ఎప్పుడు ఇస్తారు అని ఎదురుచూస్తున్న వరు లేకపోలేదు. ఇప్పటికైనా కమిషనర్ ప్రత్యేక దష్టి సారించి వార్డ్ ఆఫీసర్లను త్వరగా తీసుకొని ప్రజా సమస్యలను శీఘ్రగతిన పరిష్కరించాలనే పలువురు వాపోతున్నారు.

త్వరలో వార్డు ఆఫీసర్ల పాలన అమలు : అనిసుర్ రషీద్, అడిషనల్ కమిషనర్ జీడబ్ల్యుఎంసీ



బల్దియా పరిధిలోని 66 డివిజన్లో 66 మంది వార్డ్ ఆఫీసర్లలో 34 మంది ప్రభుత్వ బిల్ కలెక్టర్లు అదేవిధంగా 32 మంది వీఆర్ఏలను తీసుకొని వార్డ్ ఆఫీసర్ల విధి విధానాల గురించి శిక్షణ పూర్తి అయిందని ఎన్నికల కోడ్ వల్ల వార్డులలో వార్డ్ ఆఫీసర్లను కేటాయించడం లో కొంత ఆలస్యమైంది. కమిషనర్ దష్టికి తీసుకువెళ్లి అతి త్వరలో వారికి పరిపాలన బాధ్యతలు అప్పజెప్పుతాం.

ఆలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని వడ్లకొండ లో శ్రీ రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కోసం వడ్లకొండ అనుముల అవర్ధ మంజుల- సోమేశ్వరరావులు తమ వంతు విరాళం రూ.25,116లు ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో స్థానికులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల డీఎలను వెంటనే విడుదల చేయాలి : ట్రెంగ

నవతెలంగాణ-సుబేదారి

ఉద్యోగుల డిఎలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ - గెజిటెడ్ అసోసియేషన్ (ట్రెంగ) రాష్ట్ర అధ్యక్షులు కొండమల్ల రవి అన్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వవలసిన 4 డీఎలు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని 18న జరుగబోయే క్యాబినెట్ సమావేశంలో చర్చించి పెండింగ్‌లో విడుదల చేయాలన్నారు. ఒకే చోట 3 సంవత్సరాలు పూర్తి అయి పనిచేస్తున్న అన్ని క్యాడర్ల నాన్ గెజిటెడ్ ఉద్యోగులను సాధారణ బదిలీలు చేయాలి, అసెంబ్లీ ఎన్నికలలో ఎలెక్షన్ రెన్యూమరేషన్ డబ్బులు సమానంగా ఇవ్వలేదన్నారు. దీనిని దష్టిలో ఉంచుకొని అన్ని పార్లమెంట్ నియోజక వర్గాలలో పార్లమెంట్ ఎన్నికల్లో పనిచేసిన ఉద్యోగులందరికీ క్యాడర్ వారీగా రెమ్యునరేషన్ సమానంగా చెల్లించాలని రవి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

నేడు మండలంలో పలు చోట్ల విద్యుత్ కోతలు

- విద్యుత్ డిఈఈ ఆర్.శ్రీధర్

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని ఉప్పరపల్లి 33 కెవి ఫీడర్ పరిధిలో లైన్ మెంటైనెన్స్ వర్క్ ఉన్నందున 33/11 కె.వి ఉప్పరపల్లి ఉప కేంద్రంలోని పలు గ్రామాలలోవిద్యుత్ కోత విధిస్తున్నట్లు నర్సంపేట విద్యుతు డి ఈ ఈ ఆర్ శ్రీధర్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉప్పరపల్లి ఉప కేంద్రంలోని పలు గ్రామాలలో శుక్రవారం ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ కోతలు ఉంటాయని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని నర్సంపేట విద్యుత్ డిఈ ఆర్.శ్రీధర్ కోరారు.

దళితవాడలను అభివృద్ధి చేయాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్



నవతెలంగాణ-నయీంనగర్

గ్రేటర్ వరంగల్ నవరపాలక సంస్థ పరిధిలోగల సుమారు 280 మురికివాడలను, అందులో అధికంగా ఉన్నటువంటి దళితవాడలను తక్షణమే అభివృద్ధి చేయాలని మందసంపత్ అన్నారు, ఈరోజు రామ్ నగర్ లోని జిల్లా ఆఫీసులో జరిగిన సమావేశంలో సంపత్ మాట్లాడుతూ, మురికివాడలలో నివసించే అధికశాతం దళితులకు కనీస సౌకర్యాలు అయినటువంటి త్రాగునీరు, మురికి కాలువలు, రోడ్లు,పింఛన్లు, రేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను ప్రత్యేకంగా దళితవాడలకు కేటాయించి వాటిని వెంటనే అభివద్ధి పరచాలని, ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు పక్కదారి పట్టకుండా అధికారులు చర్యలు తీసుకొని, ఆ నిధుల్ని కేవలం దళితుల అభివద్ధికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు.గ్రేటర్ వరంగల్ మహానగరంలోని దళితులు కనీస సౌకర్యాలకు నోచుకోకుండా తీవ్రఇబ్బందులు పడుతున్నారని, కనీసం ఉండడానికి కూడా ఇల్లు లేకుండా ఉంటున్నారని, ఇప్పటికే నిర్మాణం పూర్తయి ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను వెంటనే ఇండ్లు లేనటువంటి దళితులకు పంచాలని అన్నారు. వర్షాకాల ప్రారంభంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం వలన దళితుల ఇళ్లలోకి మురికినీరు చేరి దళితులు వ్యాధుల బారిన పడుతున్నారన్నారు.

దళి తవాడలో డ్రైనేజీ వ్యవస్థను సక్రమంగా నిర్మించి, దళితులు వ్యాధుల బారిన పడకుండా దళితవాడలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, రాబోవు కాలంలో దళితుల అన్ని రకాల సమస్యలపై కెవిపిఎస్ హనుమకొండ జిల్లా కమిటీ రాజులేని పోరాటం చేయాలని అందుకు జిల్లాలోని కెవిపిఎస్ నాయకత్వం, కార్యకర్తలు సంసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు, ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సాంబయ్య, ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, మాజీ జిల్లా అధ్యక్షులు జన్ను సాంబయ్య, ఆర్షం రామ్‌కి, శ్రీను పాల్గొన్నారు.

యువజన సంఘం సభ్యుల శ్రమదానం



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాక గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కొంగర విజయ్ ప్రకాష్ ఆధ్వర్యంలో యూత్ సభ్యులు గురువారం శ్రమదానం చేశారు. రాబోయే వర్షకాలాన్ని దష్టిలో పెట్టుకొని గాలి దుమారాలతో విద్యుత్ కు అంతరాయం వాటిల్లకుండా చెట్లను నరికి వేశారు. ఈ సందర్భంగా విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ విద్యుత్ తీగల చెట్ల కింద ఉన్న చెట్లను తొలగించినట్లు తెలిపారు. సామాజిక స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రఘుపతి, ప్రమోద్, మనోహర్, అంబేద్కర్, కన్నా, చింటూ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో పనులు త్వరగతిన పూర్తి చేయాలి

- దుస్తుల తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి
- వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-గీసుగొండ

అమ్మ ఆదర్శ పాఠశాలలో నడుస్తున్న అభివద్ధి పనులను త్వరగతిన పూర్తి చేసి జూన్ 5 వరకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మండలంలోని ఐకెపి కార్యాలయంలో బడి పిల్లల దుస్తుల విషయమై మండల సమైఖ్య మహిళా సంఘాలతో సమావేశంలో గీసుకొండ మండలంలో అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను కలెక్టర్ ప్రావిణ్య పరిశీలించారు. బడిపిల్లల దుస్తుల విషయంలో ఎలాంటి అలసత్వం వహించకుండా జూన్ 1 వరకు స్కూల్లోకి అందజేసేలా మ్యాన్ పవర్ పెంచుకొని త్వరగతిన పూర్తిచేసి పిల్లలకు అందుబాటులోకి తీసుకోవాలన్నారు. నాణ్యత ప్రమాణాలతో కూడిన దుస్తులను బడిపిల్లలకు అందజేయాలని అన్నారు. జిల్లా స్థాయిలో గుర్తించబడిన ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు చదువుకునే విధంగా అన్ని మౌలిక వసతులు కల్పించాలనె ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని అన్నారు. టాయిలెట్లు తాగునీటి సౌకర్యం, విద్యుత్ పనులను జూన్ 5 వరకు పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యశాఖ అధికారి వాసంతి, డిఆర్డిఏ ఏపీఎం రేణుకాదేవి, డిపిఎం భవాని, తహశీల్దార్ రీయాజుద్దీన్ పాల్గొన్నారు.

రహదారిపై మొక్కజొన్నలు ఆరబోయవద్దు

- దామెర ఎస్సై కొంక అశోక్

నవతెలంగాణ-దామెర



మండలంలోని రహదారులపై మొక్క జొన్నలు ఆరబోయ రాద ని దామెర ఎస్సై కొంకఅశోక్ రైతులను కోరారు. దామెర నుండి లాదెళ్ల వెళ్లే రహదారిపై మొక్క జొన్నలు, వరి ధాన్యం పోసినా ప్రదేశాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. రహదారిపై మొక్కజొన్నలు వరి ధాన్యంఆరాబోయడం వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని రహదారులపై ఉన్న ధాన్యాన్ని తొలగించాలని ఖాళీప్రదేశాల్లో ఆరబోసుకోవాలని సూచించారు. లేనిచో కేసులు నమోదు చేస్తామని అన్నారు.

డెంగ్యూ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

డీఎంహెచ్ఓ హరీశ్‌రాజ్

నవతెలంగాణ-లింగాల గణపురం

డెంగ్యూ వ్యాధి నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని డిఎంహెచ్వో హరీష్‌రాజ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య సందర్శించి పరిశీలించారు. మండల పీహెచ్‌సి డాక్టర్ కరుణాకర్ రాజు నేతత్వంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం నిర్వహించగా ముఖ్యఅతిథిగా డీఎం హెచ్ఓ డాక్టర్ హరీష్‌రాజ్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ పల్లె ప్రాంతాల్లో డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని కోరారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి నిలువ లేకుండా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్స్ అశోక్, భాస్కర్, ప్రభాకర్, ఆయుష్ డాక్టర్ హారిక, సూపర్వైజర్లు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.





నిరుద్యోగులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-జనగామ

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను పూర్తిగా మోసం చేసిందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం జనగామ పట్టణ సమీపంలోని షామీర్‌పేట ఉషోదయ కన్వెన్షన్ హాల్లో ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా గురువారం బీఆర్ఎస్ పట్టభద్రుల ముఖ్య కార్యకర్తల సమావేశంలో అభ్యర్థి ఏనుగుల రాకేష్‌తో పాటు ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు పెద్దపీట ఇస్తానని మోసం చేసిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చామని చెబుతున్న ఉద్యోగాలు అన్ని బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చినవేనని గుర్తు చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ ప్రశ్నించే గొంతుక అని అన్నారు. ఆయనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గెలిసే ముందు నిరుద్యోగులకు నిరుద్యోగ భతి ఇస్తానని అందలం ఎక్కిందన్నారు. కానీ అధికారంలోకి వచ్చాక మర్చిపోయారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థికి నిరుద్యోగుల వైపు నిలబడి ప్రశ్నించే దమ్ము ఉందా అని ఆయన ప్రశ్నించారు. తాను నిరుద్యోగుల గొంతుక నవ్వుతానని, వారి సమస్యలను చట్టసభల్లో గొంతే చాడతానని అన్నారు. తనను ఆదరించి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. అంతకుముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించే ధాన్యంకు మద్దతు ఇస్తామని చెప్పిన మాట తప్పిందని విమర్శించారు.ఈ సందర్భంగా ప్లకార్డులు పట్టుకొని బీఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి, మున్సిపల్ చైర్ పర్సన్ పి జమున, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు బండ పద్మ, సిద్ధి లింగం, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గాడిపెల్లి ప్రేమలతా రెడ్డి, నాయకులు బక్క నాగరాజు, గద్దల నరసింహారావు, ప్రవీణ్ పాల్గొన్నారు.



ఎన్నికలకు సహకరించినందుకు ధన్యవాదాలు

ఈ నెల 27ఎమ్మెల్సీ ఎన్నికలకు చర్యలు

అసిస్టెంట్ ఎన్నికల అధికారి, ఆర్డీఓ డీఎస్. వెంకన్న

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

2019 పార్లమెంట్ ఎన్నికలతో పోల్చితే నియోజకవర్గంలో ఈసారి ఓటింగ్ శాతం మెరుగుపడిందని, ప్రజాస్వామ్యం, ఓటు విలువ చెబుతూ అధికారులు, సిబ్బంది చేసిన అనేక అవగాహన కార్యక్రమాలు సత్ఫలితాలను ఇచ్చిందని, ఇందుకు సహకరించిన ప్రజలకు, రాజకీయ ప్రతినిధులకు, అధికారులకు అసిస్టెంట్ ఎన్నికల అధికారి, స్టేషన్ ఘనపూర్ ఆర్డీఓ డీఎస్ వెంకన్న ధన్యవాదాలు తెలిపారు. గురువారం డివిజన్ కేంద్రంలో తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకన్న మాట్లాడుతూ పోలింగ్ నిర్వహణలో భాగస్వాములైన పోలీస్ శాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులు, నోడల్, రిటర్నింగ్, ప్రిసైడింగ్, ఏపీఓ, ఓపీఓ అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలకు సహకరించాలని కోరారు. రెవెన్యూ డివిజనల్ పరిధిలో స్టేషన్ ఘనపూర్, చిల్పూర్, జాఫర్ ఘడ్, పాలకుర్తి, కొడకండ్లలో దరఖాస్తు చేసుకున్న పట్టభద్రులు మొత్తంగా 8553 ఉన్నారని అన్నారు. రెవెన్యూ డివిజనల్ పరిధి మేరకు ఇంచార్జీగా, ఉన్నతాధికారులు బాధ్యతలు అప్పగించారని, ఈ ఎన్నికలు కూడా సజావుగా నిర్వర్తించేందుకు చర్యలు గైకొంటున్నట్లు తెలిపారు. పట్టభద్రులు బాధ్యతగా వారి ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ జయచందర్, ఆర్ఐ అర్జున్ పాల్గొన్నారు.

కష్ణమాచార్య సిద్ధాంతికి సూర్య సిద్ధాంత రత్న బిరుదు ప్రదానం

నవతెలంగాణ-జనగామ

జనగామ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు, యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం ఆస్థాన సిద్ధాంతి తిరుమల నల్లాన్ చక్రవర్తుల సంపత్కుమార కష్ణమాచార్య సిద్ధాంతికి జగద్గురు శంకరాచార్య జయంతి రోజు మే 12న సికింద్రాబాద్‌లోని ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి ఆలయంలో జరిగిన వేద సభలో సిద్ధాంతికిపై బిరుదు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వేదపండితులు మాట్లాడుతూ వేదాధ్యయనంతో పాటు జ్యోతిష్య శాస్త్రంలో విశేషాధ్యయనం చేసిన ప్రఖ్యాత యాదాద్రి దేవస్థానం జ్యోతిష్య ఆస్థాన సిద్ధాంతి అంతర్జాతీయ ఆస్ట్రాలజీ ఫెడరేషన్ జీవితకాల సభ్యులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జ్యోతిష్య సలహాదారులు, శ్రీ పాంచరాత్రగమవిద్వాన్, దైవజ్ఞ భూషణులు, దైవజ్ఞ శిఖామణి, జ్యోతిష శిరోమణి, జ్యోతిష్య ప్రవర్తక, దైవజ్ఞ రత్న, ఇత్యాది అనేక బిరుదాంకితులు, శ్రీమాన్ సంపత్కుమార కష్ణమాచార్య సిద్ధాంతికి "సూర్య సిద్ధాంత రత్న" బిరుదంతో సత్కరిస్తున్నట్లు ప్రకటిస్తూ కరతాల ధ్వనుల మధ్య ప్రదానం చేసారు. సిద్ధాంతికి బిరుదు ప్రదానం జరగడం పట్ల వారి బంధు మిత్రులు, అభిమానులు అభినందనలు తెలిపారు.

18 న జరిగే రథోత్సవంలో పాల్గొనాలని సిద్ధాంతి ఆహ్వానం

ఈ సందర్భంగా కష్ణమాచార్య సిద్ధాంతి మాట్లాడుతూ జనగామ బాణాపురంలో శ్రీవేంకటేశ్వరస్వామి వారి సన్నిధిలో శ్రీ వేంటేశ్వరస్వామి పరిణయ మహోత్సవంలో (పెళ్లిరోజు) భాగంగా ఈ నెల18 శనివారం రోజున సాయంత్రం 6 గంటలకు ఆలయంలో జరిగే బంగారు రథోత్సవం, 108 మంది మహిళా మణులతో మంగళహారతులు సమర్పించే విశేష ఆరాధనలు జరుపబడును. ఈ వేడుకలో భగవత్ బంధువులందరూ పాల్గొని ఈ మహత్కార్యమును తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి అనుగ్రహాన్ని పొందాలని కోరుతూ ఆహ్వానించారు. మహిళలు మంగళహారతి తీసుకొని రాగలరని వివరములకు 9849054861నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

25లోపు అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పూర్తి చేయాలి

ప్రతి బుధవారం పంచాయతీ కార్యదర్శులు ఒక అంగన్వాడీ కేంద్రాన్ని పర్యవేక్షించాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ-కలెక్టరేట్

పంచాయతీ కార్యదర్శులు ప్రతి బుధవారం ఒక అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్ అన్నారు. జిల్లాలోని సమీకత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్ అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, ఈజీఎస్ పనులు, అంగన్వాడీ కేంద్రాలు, విద్యార్థుల యూనిఫాం కుట్టు పనులపై ఎంపీడీఓలు, ఎంఎన్ఓలు, ఎంఎస్ఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం 267 పాఠశాలలు ఉండగా 263 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా పనులను గుర్తించినట్లు తెలిపారు. ఈ మేరకు గుర్తించిన పనులను వేగవంతం చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మిగతా పాఠశాలల పనులను వెంటనే గుర్తించి, త్వరగా పూర్తి చేయాలన్నారు. టాయిలెట్స్, తాగునీరు, విద్యుత్తు, గేట్, ప్రహారి గోడ, తదితర మౌలిక వసతుల పనులను ఈ నెల 25లోపు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రెండు రోజులకోసారి పాఠశాలలు, కాంపోనెంట్‌లు, పనులు పూర్తైన పాఠశాలల శాతాల వారీగా పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని సూచించారు. మండల స్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహించి, పూర్తిస్థాయిలో యాక్షన్‌ప్లాన్‌ను అందించాలని ఎంపిడిఓలకు సూచించారు. ప్రతి పాఠశాలను పర్యవేక్షించాలని మండల స్పెషల్ అధికారులను ఆదేశించారు. పనులు పూర్తైన పాఠశాలల వివరాల నివేదిక ఇవ్వాల్సిన బాధ్యత ఎంఎస్ఓలదేనని అన్నారు. ప్రతి రోజూ 5పాఠశాలలను సందర్శించి, పరిశీలించాలని ఎంపిడిఓలను ఆదేశించారు.



విద్యార్థుల యూనిఫాం కుట్టు పనులను జూన్ 5లోపు పూర్తిచేయాలి

ఇప్పటికే యూనిఫాంలు కుట్టేందుకు గాను క్లాత్ వచ్చేసిందన్నారు. ఈ క్రమంలో విద్యార్థుల యూనిఫాం కుట్టుపనులను జూన్ 5లోపు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. మండలాల వారీగా పాఠశాలలు, విద్యార్థుల వివరాల పూర్తి నివేదికను సమర్పించాలని ఎంపిడిఓలకు సూచించారు. యూనిఫాంలు కుట్టే ఎస్‌హెచ్‌జీ సభ్యులకు రోజూవారీ లక్ష్యాలను నిర్దేశించాలన్నారు. యూనిఫాం కుట్టు పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన బాధ్యత ఎంఎస్ఓలదని వివరించారు.

ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలి

ఉపాధి హామీ పనులను గంగా పూర్తిచేయాలన్నారు. ఉపాధి హామీ పనులు చేసే వర్కర్లను 200కు పెంచాలని సూచించారు. ఈ క్రమంలో మండల స్పెషల్ అధికారులు కీలకంగా వ్యవహరిస్తారన్నారు. మండలాల వారీగా సమీక్ష సమా వేశాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోషకాహారంపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలి. ప్రతి బుధవారం పంచాయతీ కార్యదర్శులు ఒక అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, పర్యవేక్షించాలని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీల, పిల్లలకు అందించే పోషకాహారం పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కంది పప్పు, గుడ్లు, పాల నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో స్పెషల్ అధికారులు, జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్, డీఈఓ రాము, డీఏఓ వినోద్ కుమార్, బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్, ఉద్యానవన అధికారి కేఆర్ లత, డీఎంఓ నరేంద్ర, అన్ని మండలాల ఈఈలు, డీఈఈ, ఏఈఈ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమీక్షించారు.ఈ సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్‌లి మాట్లాడుతూ.. అకాల వర్షాలు పడే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ఓపీఎంఎస్‌లో ఎప్పటికప్పుడు రైతుల ధాన్యం వివరాలను నమోదు చేయాలన్నారు. అలసత్వం వహించరాదని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో డీసీఎస్ఓ రోజా రాణి, డీఎం సీఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

పట్టుదలతో చదివితే విజయం సాకారం

జిల్లా విద్యాధికారి రాము

టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో

మోడల్ టెట్-2024 పరీక్ష నిర్వహణ

నవతెలంగాణ-జనగామ

పట్టుదలతో చదివితే విజయం సాకారమవుతుంది అని జిల్లా విద్యాధికారి రాము అన్నారు. టిపిటిఎఫ్ జనగామ జిల్లా ఆధ్వర్యంలో గురువారం టెట్ ఉచిత శిక్షణ ముగింపు సమావేశం, మోడల్ టెట్ పరీక్ష నిర్వహణ కార్యక్రమం జనగామ పట్టణంలోని ఏకశిలా పబ్లిక్ స్కూల్ లో టిపిటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఇఓ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ టెట్ 2024 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు తెలంగాణ ప్రోగ్రెస్ టీచర్స్ ఫెడరేషన్ టిపిటీఎఫ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 24 నుండి మే 15 వరకు 20 రోజులపాటు ఉచిత శిక్షణ అందించినట్లు తెలిపారు. మోడల్ టెట్ పరీక్షలు టెట్ విద్యార్థులకు ఆత్మ స్థైర్యాన్ని కల్పిస్తూ వారి విజయానికి పునాదులు వేస్తుందని అన్నారు. టెట్ పరీక్ష రాసే నిరుద్యోగ అభ్యర్థులకు, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ అందించి మోడల్ టెస్ట్ నిర్వహించడం టిపిటిఎఫ్ సామాజిక దక్పదానికి నిదర్శనమని అన్నారు. కేవలం ఉపాధ్యాయుల సమస్యల సాధన మాత్రమే కాకుండా సామాజిక బాధ్యతతో కార్యక్రమాలు నిర్వహించడం, క్రమశిక్షణ కలిగిన సంఘంగా నిబద్ధతతో పని చేస్తూ సామాజిక, ఉమ్మడి ప్రయోజనాల కోసం పాటుపడడం గొప్ప ఆదర్శమని అన్నారు. అధ్యాపకులు అందించిన మెలకువలతో సమగ్ర అవగాహనతో చదివితే మంచి ఫలితాలు తప్పక వస్తాయని అన్నారు. అనంతరం మోడల్ టెట్ పరీక్ష పేపర్లను ఆవిష్కరించారు. ఎపిటీఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఏ.నరసింహారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిత్య విద్యార్థిగా ఉంటూ నిరంతరంగా అధ్యయనం చేయాలని ఎప్పటికప్పుడు బోధనలో నాణ్యత ప్రమాణాలు పెంపొందించు కోవాలన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ మాట్లాడుతూ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ అర్హత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం గందరగోళాన్ని సష్టించి మల్టీ జోన్ 2లో ప్రమోషన్లను నిలిపి వేసిందని దీని ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు దెబ్బ తింటున్నాయని, ప్రమోషన్ ప్రక్రియ వెంటనే చేపట్టి , ఏర్పడిన ఖాళీలను వెంటనే డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో అతిథులుగా టిపిటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్, జిల్లా సెక్టోరల్ ఆఫీసర్ తోట రాజు, టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల నాగుల రాజు, రాష్ట్ర కౌన్సిలర్ కుర్రేముల యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు కే.సునంద, వై.వజ్రయ్య, ఎండీ.అంకుశావలి కే.శ్రీరాం, యు.శ్రీహరి , జే.రాజేందర్, మండల కమిటీ నాయకులు రాజారెడ్డి , లక్ష్మణ్ జి ,యం.గణేష్ , నాగభూషణం, కే.రాజయ్య మరియు విషయ నిపుణులు, యం.కనకయ్య, కే.శ్రీనివాస్ చారి, నరసింగరావు, నాగేందర్, శోభన్ బాబు, పన్నీరు రాజు , శ్రీనివాస చారి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





దగ్గర పడుతున్న ధాన్యం కొనుగోల్లు

మేఘావతంతో రైతుల్లో ఆందోళన

నవతెలంగాణ పాలకుర్తి రూరల్

రైతులు తమ పంటను ఐకేపీ సెంటర్లకు తరలించగా కొన్ని కేంద్రాల్లో ఇంకా కాంటాలు కాక రైతులు ఆందోళన చెందుతున్నారు. గురువారం ఉదయం నుండి ఎండలు తీవ్రంగా ఉన్నప్పటికీ సాయంత్రం వేళలో ఆకాశం మబ్బులతో మేఘావతం కావడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని కాంటాలు పూర్తికాని రైతులు ఆందోళన చెందుతున్నారు. కాగా ప్రభుత్వ వరి ధాన్యం కేంద్రాలలో కొనుగోలు చివరి దశకు వచ్చిందని సంబంధిత అధికారులు చెబుతున్నారు. కొన్ని కేంద్రాలలో కొనుగోలు పూర్తి అయిందని, మిగిలిన సెంటర్లలో వారం రోజుల్లో పూర్తి అవుతుందని అధికారులు అంటున్నారు. మండలంలో పాలకుర్తి రైతు సహకార సంఘము ఎనిమిది ,తొర్రూరు ప్రాథమిక సహకార సంఘం ఐదు, ఐకెపి ద్వారా 11 కేంద్రాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేస్తున్న విషయం విదితమే. కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యము వీలైనంత తొందరలో కాంటాలు పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని రైతు సంఘాలు రైతులు కోరుతున్నారు.



మండల ప్రజలకు కృతజ్ఞతలు

కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగిటీ విద్యనాథ్

నవతెలంగాణ-బచ్చన్నపేట

పార్లమెంటు ఎన్నికల్లో మండలం నుంచి కాంగ్రెస్ పార్టీకి అధిక ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సాధించేందుకు కషి చేసిన మండల ప్రజలకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జంగిడి విద్యనాథ్ కతజ్ఞతలు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివద్ధి పనులను గుర్తించి మండల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని ఆయన అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఘనవిజయం సాధిస్తారనిఆశాభావం వ్యక్తం చేశారు. వీరి వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రానికి చెందిన జక్కుల స్వామి అనారోగ్యానికి గురై మతి చెందగా గురువారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మస్రం రవీందర్ ఆధ్వర్యంలో ఆయన భౌతిక గాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించి ఆ కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ నాయకులు అబ్దుల్లా కాంగ్రెస్ నాయకులు ఉప్పలయ్య సతీష్ రవీందర్ శ్రీకాంత్ నాగరాజు పాల్గొన్నారు. వీరితో పాటు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ ఆధ్వర్యంలో ఆయన భౌతికగాయంపై పుష్పగుచ్ఛ ఉంచి నివాళులర్పించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దోస్త్ అడ్మిషన్లు షురూ

ఈ నెల 29వరకు దరఖాస్తు గడువు

నవతెలంగాణ-తొర్రూరు

2024-25విద్యా సంవత్సరం ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకుగాను ప్రభుత్వం డిగ్రీ ఆన్లైన్ సర్వీస్ తెలంగాణ (దోస్త్) ద్వారా అడ్మిషన్ల ప్రక్రియ చేపడుతుంది. ఈ మేరకు ఈ నెల 6నుంచి 28వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులను స్వీకరిస్తుంది.దరఖాస్తుదారులు మొదటిదశ వెబ్ ఆప్షన్ ఇచ్చేందుకు ఈ నెల 20 నుంచి జూన్ 30 వరకు అవకాశం ఇచ్చింది. తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 360 సీట్ల భర్తీకి ప్రభుత్వం అనుమతించింది. దరఖాస్తుల అనంతరం మొదటి దశ సీట్ల అలాట్మెంట్ జోన్ ఆరో తేదీన చేపట్టనున్నారు. దరఖాస్తు చేసుకునే క్రమంలో విద్యార్థుల సందేహాలు తీర్చేందుకుగాను హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశారు.

ప్రవేశాలు మూడు దశల్లో...

డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు మూడు విడుదల్లో జరగనున్నాయి. మే 6నుంచి మొదటిపేజ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. రూ.2500 రుసుముతో రిజిస్ట్రేషన్ అవకాశం కల్పించింది. ఈ నెల 20 నుండి 30వరకు వెబ్ ఆప్షన్లు ఇవ్వాలి. జూన్ 6న తొలి విడత సీట్ల కేటాయింపు ఉంటుంది. జూన్ 7 నుండి 12వరకు కేటాయించబడిన కళాశాలలో సెల్ఫ్ రిపోర్టు చేయాల్సి ఉంటుంది. నిర్దేశించిన తేదీల ప్రకారం రెండో, మూడో దశలో అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుంది.



మొబైల్ యాప్ ద్వారా కూడా దరఖాస్తు

మొబైల్ యాప్ ద్వారా కూడా దోస్త్ దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు పేర్కొంటున్నారు. స్మార్ట్ ఫోన్లలోని ప్లే స్టోర్ నుంచి డిగ్రీ దోస్త్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి. ఇందులో సూచించిన ప్రకారం మొబైల్ నెంబర్ ఓటిపితో వెబ్సైట్లోకి ప్రవేశించి సంబంధిత రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయవచ్చు. వెబ్ ఆప్షన్ల తర్వాత ఏ కాలేజీలో సీట్ అలాట్మెంట్ అయిందో కూడా తెలుసుకోవచ్చు. వెబ్‌ఆప్షన్ నమోదు సమయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని సమీపంగా ఉన్న వాటిని ముందుగా ఎంచుకొని ఆ తర్వాత ఆ ప్రాధాన్యత క్రమంలో దూరంగా ఉన్న కాలేజీలను పెట్టుకోవాలని సూచిస్తున్నారు. కోర్సులు కూడా తమకు నచ్చిన వాటిని తొలుత, ఆ తర్వాత ప్రాధాన్యత క్రమంలో ఎంపిక చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

కోర్సులు ఇలా...

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ కింది కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. బీఎస్సీ డైరీ ఒకేషనల్ కోర్స్, బీఎస్సి సెరికల్చర్ ఒకేషనల్ కోర్స్, బీఏ తెలుగు, ఇంగ్లీష్ మీడియం, బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ ఇంగ్లీష్ మీడియం, బీఎస్సీ ఇంగ్లీష్ మీడియం, బీఎస్సి ఫిజికల్ సైన్స్ ఇంగ్లీష్ మీడియం ఉన్నాయి.

దోస్త్ సద్వినియోగం చేసుకోవాలి : ప్రిన్సిపల్ బోలుగాని రాములు

ప్రస్తుతం పోటీ ప్రపంచంలో ఎన్నో కొత్త కోర్సులు అందుబాటులోకి వస్తున్నాయి. కిందిస్థాయి ఉద్యోగుల నుంచి సివిల్స్ వరకు జరిగే పోటీ పరీక్షలలో డిగ్రీ సిలబస్ నుంచే ప్రశ్నలు వస్తున్నాయి. డిగ్రీ కనీస అరతగా కొనసాగుతోంది కాబట్టి విద్యార్థులు కోర్సులను ఎంచుకునే ముందు ఆలోచించి తమకు అనుగుణంగా ఉన్న కోర్సులను ఎంపిక చేసుకోవాలి. పట్టుదలతో నిరంతరం శ్రమించి డిగ్రీ విద్యతోపాటు తగిన నైపుణ్యాలు పెంపొందించుకుంటే భవిష్యత్తులో మంచి రంగంలో స్థిరపడేందుకు అవకాశం ఉంటుంది.



ఆకేరువాగు చెక్‌డ్యాంపై మరమ్మతులు

ఇరిగేషన్ డీఈ సునీల్‌కుమార్



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ఆకేరు వాగు చెక్ డ్యామ్‌పై మండలంలోని సోమారం గ్రామం వద్ద గత సంవత్సరం నిర్మించిన చెక్ డ్యామ్ భారీ వర్షాలకు మట్టి కొట్టుకపోవడంతో దాని నిర్మాణం కోసం మరమ్మతులు చేస్తున్నట్లు ఇరిగేషన్ డిఈ సునీల్ కుమార్ తెలిపారు. గత సంవత్సరం కురిసిన భారీ వర్షానికి చెక్‌డ్యామ్ కట్ట తెగిపోవడంతో దాని మరమ్మతు కోసం సోమరం గ్రామంలోని చెరువులోని తోలుతూ కట్ట పోయడానికి మట్టిని ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. వచ్చే వర్షాకాల సమయానికి యుద్ధ ప్రాతిపదికన మరమతులు పూర్తి చేసేటట్లు ప్రణాళిక రూపొందించి రైతులకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీనివాస్, కాంట్రాక్టర్ పాల్గొన్నారు.

అక్రమ పట్టాను తొలగించాలని వినతి



నవతెలంగాణ- నెల్లికుదురు

ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించుకుని ఇండ్ల నిర్మాణం చేపడుతున్న వ్యక్తిపై చట్టమైన చర్యలు తీసుకోవాలని రామన్నగూడెం గ్రామ ఇండ్ల స్థలాల లబ్దిదారులు బండి సోమయ్య, మైస రాములు, మైస అంజయ్య, వీరస్వామి, బిక్షపతి, సోమ నరసయ్యతో పాటు కొంతమంది గురువారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామన్నగూడెం గ్రామస్తులకు 1998లో కొంతమందికి ఇంటి స్థలాల పట్టాలు ఇచ్చారని, కానీ వారికి పొజిషన్ చూపించకపోవడంతో నిర్మించుకోలేక పోయామని అన్నారు. సర్వే నెంబర్ 62లో రామన్నగూడెం గ్రామానికి చెందిన పాశం భాగ్యమ్మ భర్త వీరయ్య అక్రమంగా పట్టా చేయించుకుని ఇంటి నిర్మాణం చేపడానికి ప్రయత్నిస్తున్నాడని, స్థలాన్ని అర్హులైన తమకు ఇప్పించాలని కోరారు.



ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

తొర్రూర్ జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత

నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రతి ఒకరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత అన్నారు. గురువారం న్యాయ సేవాధికార సంస్థ తొర్రూర్ వారి ఆధ్వర్యంలో కాచికల్ గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ మట్ట సరిత మాట్లాడుతూ ప్రజలందరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా వ్యవసాయ చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు రైతులు వ్యాపారస్తుల వద్దకు వెళ్లినప్పుడు ఏదైనా ఒకటి వస్తువు కొన్నప్పుడు రసీదు పొంది వచ్చి రైతుల విత్తనాలు నాటిన తర్వాత రసీదు ఉన్న ప్యాకెట్‌తో పాటు ప్యాకెట్‌లో ఉన్న విత్తనాలను సీజన్ పూర్తయ్య వరకూ దాచి పెట్టుకోవాలని సూచించారు. చిన్న చిన్న విషయాల్లో కూడా కేసులు పెట్టుకుని ఇబ్బందులు పడొద్దని, తగాదాలకు పోకుండా అందరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రైతులు కష్టపడి పండించిన పంటను అమ్ముకునేందుకు గిట్టుబాటు ధర లేకుంటే సీసీఐకి మనం పెట్టుకునే అవకాశం ఉందని, దీనికి కూడా ఒక చట్ట ఉంటుందన్నారు. భూముల విషయంలో తాత నుండి తండ్రికి తండ్రి కొడుకు కొడుకులు వారి పిల్లలకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. పేదవారికి కూడా ఉచితంగా న్యాయం చేసేందుకు వీలు ఉందన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఘనపురం రామకష్ణ(ఆర్కే), నెల్లికుదుర్ సబ్-ఇన్ స్పెక్టర్ కనుకుల క్రాంతికిరణ్, మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్ రెడ్డి, న్యాయవాదులు బండపల్లి వెంకన్న, మైలపాక అశోక్, గంపల ప్రవీణ్, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

బీఆర్ఎస్ శ్రేణుల నిరసన

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

రాష్ట్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక చర్యలు అవలంభిస్తోందని గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం కేసముద్రం టౌన్‌లో మార్కెట్ రోడ్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ మాట్లాడుతూ వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.500 రూపాయల బోనస్ చెల్లిస్తామని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తుతం సన్నవడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేశారని ఆరోపించారు. కార్యక్రమంలో కేసముద్రం టౌన్ అధ్యక్షుడు గుగులోత్ వీరునాయక్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొమరం శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ నీలం సువాసిని దుర్గేష్, మాజీ మండల అధ్యక్షులు మోడ రవీంద్రగౌడ్, ఊకంటి యాకోబురెడ్డి, భద్రయ్య చిర్ర ఏకాంతం కొండ్రెడ్డి రవీందర్‌రెడ్డిగౌడ్ బానోత్ వెంకన్న, మిట్టగడుపుల మహేందర్, చంద్ర, గోపి, సుమన్, బుర్ర కుమార్‌స్వామి, పట్ల వెంకన్న, రాము, మంగీలాల్ రమేష్, అశోక్ రాజేష్ పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి 'నాయిని' పరామర్శ

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని ఆలేరు గ్రామ శివారు సూర్యతండాకు చెందిన జాటోతు చక్రి మతి చెందగా జిల్లా బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు నాయిని సత్యపాల్‌రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు కాలేరు మల్లేశం, తండానాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-చిన్న గూడూరు

మండల కేంద్రంలో మండల కో ఆప్షన్ సభ్యులు మీర్జా మోసిన్ బెగ్ గురువారం సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వారు పార్టీ కండవా కాపీ పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ లో చేరిన మోసిన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు అకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల ప్రమోద్‌రెడ్డి, దొంగరి నరసయ్య వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, బత్తెం రమేష్, దుండి నగేష్ పాల్గొన్నారు.

గాలివాన బీభత్సవం

రూప్‌సింగ్‌తండాలో లేచిపోయిన ఇంటిపై కప్పు

పై కప్పు కూలి మహిళలకు గాయాలు



నవతెలంగాణ -మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని బుధవారం రాత్రి గాలివాన బీభత్సం సష్టించింది. మండలంలోని చింతల గడ్డతండా, అబ్బాయి పాలెం, మరిపెడ (బంగ్లా) గ్రామ పంచాయతీ పరిధిలోని గాలి వాన కురిసింది, ఈ నేపథ్యంలో రూప్‌సింగ్‌తండాలో బానోతు రమేష్. శారదలకు చెందిన ఇంటి రేకులు గాలిదుమారానికి లేచిపోయి ఓ వేపచెట్టుమీద పడ్డాయి. వర్షానికి ఇంట్లో ఉన్న బియ్యం. ధాన్యం, టీవీ, బీరువా, బట్టలు తడిసి ముద్దయ్యాయి. సీలింగ్ ఫ్యాన్ విరిగి పోయింది. దీంతో రాత్రి వేళ మొత్తం కుటుంబం వర్షం, చలితో వనికిపోయారు. అదేతండాకు చెందిన అజ్మీర రమేష్, సైదమ్మలకు చెందిన ఇంటి ముందు సిమెంట్ రేకల షెడ్డు లేచిపోయింది. సిమెంట్ రేకులు విరిగి వరండాలో నిద్రిస్తున్న రమేష్, సైదమ్మ దంపతులపై పడడంతో సైదమ్మ తలకు తీవ్ర గాయాలయ్యాయి. బాధిత కుటుంబాలను మాజీ సర్పంచ్ పాకనాయక్, రాజు నాయక్ సందర్శించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ఉపాధి హామీ పనుల్లో కనీస ప్రమాణాలు పాటించాలి



నవతెలంగాణ-మహబూబాబాద్

ఉపాధి హామీ పనుల్లో కనీస ప్రమాణాలు పాటించాలని, కానీ ఉపాధి సిబ్బంది ప్రమాణాలు పాటించకుండా వ్యవహరిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర గ్రామీణ అభివద్ధి శాఖ కమిషనర్ కార్యదర్శి రాజారావు అన్నారు. గురువారం మహబూబాబాద్ మండలం గడ్డిగూడెం, దుబ్బతండా పంచాయతీ పరిధిలో ఎల్లమ్మ కుంటలో ఉపాధి హామీ పనులను రాష్ట్ర బృందం సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ పద్ధతి ప్రకారం కొలతలు పెట్టకపోవడంతో కూలీలకు కనీస వేతనం రూ.300 అందడంలేదన్నారు. జీపి సెక్రటరీ పని ప్రదేశానికి తాగునీటిని సరఫరా చేయడంలేదని,పని ప్రదేశంలో కొలతలతో కూడిన బ్యానర్ ఏర్పాటు చేయాల్సినప్పటికీ అవేమీ పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. నల్లరేగడి మట్టిని రైతుల చేలకు పంపాలని సూచించారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కుర్ర మహేష్ కూలీల పలు సమస్యలను అధికారి రాజారావు దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆయనకు అందజేశారు. కార్యక్రమంలో అంబేద్కర్‌ఖాన్, జిల్లా గ్రామీణ అధికారి శాంతకుమారి, ఎంపీడీవో రవికుమార్, ఎస్‌బీఎం రవి, ఏపీవో రమేష్‌రెడ్డి, సంఘ నాయకులు వీరన్న, శంకర్, అంజయ్య, శ్రీను, ఫదర్‌బాలు, కిషన్ పాల్గొన్నారు.

మరిపెడ : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం క్రింద పనులు కల్పిస్తున్న కూలీలకు కచ్చితంగా వంద రోజుల తగ్గకుండా పని కల్పించాలని, రోజువారి వేతనం రూ.300లను చెల్లించాలని తెలంగాణ స్టేట్ పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ రాష్ట్ర పరిశీలన బందం సభ్యులు రాజారాం అన్నారు. మరిపెడ మండలం బాల్యతండా గ్రామపంచాయతీ పరిధిలో గురువారం స్టేట్ పరిశీలన బందం పర్యటించింది. ఉపాధి కూలీలతో మాట్లాడి కూలీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై స్టేట్ బందం సర్వే నిర్వహించారు. పనిచేస్తున్న ప్రదేశంలో కూలీలకు సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు డిఆర్‌డిఓ శాంతికుమారి, మరిపెడ ఎంపీడీవో రేవతి, అంబుడ్స్ మెన్ అధికారి బెస్త ఆదామ్, ఎంపీడీవో జి రేవతి, ఎంపీఓ పూర్ణచందర్ రెడ్డి, ఏపీవో మంగమ్మ, టెక్నికల్ అసిస్టెంట్ సంతోష్, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి కూలీలు పంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

మిషన్ భగీరథ పైపులైన్‌పై డబుల్ రోడ్డు నిర్మించొద్దు

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఎంపీపీ, ఎంపీడీవోలకు వినతి



నవతెలంగాణ-గార్ల

గార్ల నుంచి చిన్నబంజారతండా వరకు సుమారుగా రూ.14కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న డబుల్ రోడ్డు నిర్మాణంలో భాగంగా మిషన్ భగీరథ పైపు లైన్‌పై డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టొదని ఎంపీ డీవో కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి కందుకూరి శ్రీనివాస్ మాట్లా డుతూ గిరిజన ప్రాంతాలను అభివద్ధి చేయా లనే సంకల్పంతో ప్రభుత్వం డబుల్‌రోడ్డు నిర్మా ణానికి నిధులు మంజూరు చేసిందని, కానీ సంబంధిత కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల వారం రోజుల క్రితం మిషన్ భగీరథ పైప లైన్ పగిలి పోవడంతో తాగు నీరు వథాగా పోయిందని అన్నారు. గతంలో రోడ్డు క్రింద నిర్మాణం చేసిన పైపులైన్‌ను తొలగించి రోడ్డు పక్క నుండి నూతన పైపులైన్ నిర్మాణం చేపట్టి గిరిజన ప్రాంతాలకు తాగునీటిని అందించేందుకు జిల్లా కలెక్టర్, జిల్లా మండల అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు.

పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీపీ బట్టు నాగరాజు, ఎంపీడీవో మంగమ్మకు అందజేశారు. కార్య క్రమంలో జిల్లా, మండల కమిటీ సభ్యులు భూక్య హరి నాయక్, వెంకటేశ్వర్లు, గోవింద్, నాగమణి, లోకేశ్వరావు, ఉపేందర్‌రెడ్డి, రామకృ ష్ణ, వీరభద్రం, అశోక్, లచ్చయ్య తదితరులపాల్గొన్నారు.

ఆదర్శ కమ్యూనిస్టు మాధవన్న



నవతెలంగాణ-తొర్రూరు

ఉమ్మడి వరంగల్ జిల్లా విప్లవోద్యమంలో ముఖ్య నాయకుడిగా ప్రజాసేవ చేసిన మాధవన్న ఆదర్శ కమ్యూనిస్టు అని సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా తొర్రురు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. మాధవన్న 21వ వర్ధంతి సందర్భంగా గురువారం తొర్రూర్ పూలే బొమ్మ వద్ద ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం వీరన్న మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో ముఖ్యంగా ఆదివాసి ఏజెన్సీ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కరించడంలో ముందుండేవాడని అన్నారు.నేటి యువత మాధవన్న స్ఫూర్తితో ఉద్యమించాలని సూచించారు. కార్యక్రమంలో తొర్రూర్ మండల కార్యదర్శి చింతా నవీన్, డివిజన్ నాయకులు ఇరుగు అనిల్, జక్కుల యాకయ్య, మధు, వెంకటయ్య, సాయిలు పాల్గొన్నారు.

బయ్యారం : నక్సల్బరీ స్ఫూర్తితో రివిజనిజానికి వ్యతిరేకంగా మాధవన్న పోరాడడని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. గురువారం స్థానిక గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో మాధవన్న 21వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు ఊకే పద్మ, సొసైటీ మాజీ చైర్మన్, పార్టీ సీనియర్ నాయకులు రామగిరి బిక్షం, పార్టీ జిల్లా నాయకులు పుల్లన్న, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతకాని రాకేష్, పార్టీ గ్రామ నాయకులు ఏనుగుల మురళి, కూనూరి యుగంధర్, కొదుమూరి నాగేశ్వరరావు, భీమ్లా, ఊకే శేషు, నిడికొండ మహేష్ తదితరులు పాల్గొన్నారు. సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ బయ్యారం మైదాన మండల కార్యదర్శి మాధంశెట్టి నాగేశ్వరరావు మాధవన్న సేవలను కొనియాడారు. గురువారం మాధవన్న 21వ వర్ధంతి సందర్భంగా మండలంలోని కొత్తపేటలో నిర్వహించిన సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ, ప్రజా సంఘాల నాయకులు గణేష్, రమణయ్య, రవి పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి భోగ శ్రీరాములు, మాధవన్న, సిపియుఎస్ఐ కార్యదర్శి మారోజు వీరన్న వర్ధంతి కేసముద్రంలో ఘనంగా నిర్వహించారు. సబ్ డివిజన్ నాయకులు బట్టు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో జిల్లా నాయకులు శివారపు శ్రీధర్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మిట్ట గడుపుల వెంకన్న, బట్ట మేకల రాజు , బండి రాజు, ఎండి జిలానీ, సకినాల ఐలయ్య, నూకల లింగస్వామి, నరేష్, రాజు, ఏతాకుల రామయ్య, ఊదరి వీరయ్య, జంగాల మల్లయ్య పాల్గొన్నారు.

నెల్లికుదురు : సిపిఐ ఎమ్మెల్యే న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకుడు భోగ శ్రీరాములు 21వర్ధంతి సభను ఘనంగా నిర్వహించినట్లు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు ఆలకుంట్ల సాయన్న తెలిపారు. మండల కేంద్రంలో సిపిఐ ఎమ్మెల్ భోగ శ్రీరాములు 21వ వర్ధంతి సభను గజ్జల వీరన్న అధ్యక్షతన గురువారం నిర్వహించారు.కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు జాటోత్ బిక్షపతి, గ్రామ కమిటీ నాయకులు నాగవెల్లి సంజీవ రాములు రాజు తదితరులు పాల్గొన్నారు.



సీఎం రేవంత్‌ను కలిసిన ప్రభుత్వ విప్

నవతెలంగాణ-మరిపెడ

హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని గురువారం వారి నివాసంలో ప్రభుత్వవిప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్‌నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. మహబూబాబాద్ జిల్లా రాజకీయాలు, పలు విషయాలపై చర్చించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాటోతు నెహ్రూ నాయక్, పలువురు ఉన్నారు.



డెంగ్యూ నివారణ పట్ల అవగాహన అవసరం

నవతెలంగాణ-గార్ల

దోమలు వలన వ్యాప్తి చెందే డెంగ్యూ వైరల్ వ్యాధి నివారణ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ముల్కనూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పద్వీ అన్నారు. జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా మండలంలోని ముల్కనూరు పీహెచ్‌సీలో గురువారం వైద్య సిబ్బందికి నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. డెంగ్యూ వ్యాధి రాకుండా, దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరూ దోమ తెరలు వాడాలని సూచించారు. రానున్న వర్షాకాలంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటి ఆవరణలో వర్షపు నీరు, ఇంటి పరిసర ప్రాంతాల్లో మురుగునీటి నిల్వలు లేకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి శుక్రవారం వైద్య సిబ్బంది అయా గ్రామాలలో డ్రైడే నిర్వహిచాలన్నారు. తలనొప్పితో కూడిన తీవ్రమైన జ్వరం, తీవ్రమైన కండరాలు, కీళ్ల నొప్పులు, ఫ్లూ లాంటి అనారోగ్య లక్షణాలు ఉంటే నిర్లక్ష్యం చేయకుండాక మ్యూనిటీ హెల్త్ సెంటర్ల చికిత్స కోసం సంప్రదించాలని సూచించారు.అనంతరం డెంగ్యూ నివారణ కోసం వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో సిహెచ్‌వో సక్కుబాయి, సూపర్ వైజర్లు ఇస్మాయిల్, రాధాకష్ణ,బుజ్జమ్మ,పద్మ ఏఎన్ఎంలు, ఆశాలు ఉన్నారు.

గూడూరు : జాతీయ డెంగ్యూ నియంత్రణ దినోత్సవం సందర్భంగా అయోధ్య పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి యమున మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే దోమల ద్వారా వచ్చే వ్యాధుల గురించి, దోమల నిర్మూలన చేపట్టాల్సిన చర్యల గురించి అవగాహన పెంపొందించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఇంటి పరిసరాల పరిశుభ్రతలను తరచూ ప్రతి వారము ఫ్రైడే డ్రై గా చేసుకుని నీటి నిల్వలు లేకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో సిహెచ్‌ఓ సీతమ్మ, డీపీఎంఓ లవారాం, హెచ్‌ఈఓ లోక్యనాయక్ , పిహెచ్ఎన్ కోమల, సూపర్వైజర్ లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

దంతాలపల్లి : స్థానిక ప్రభుత్వా ఆరోగ్య కేంద్రంలో డెంగ్యూ వ్యాధిపై ఆరోగ్య సిబ్బందికి వైద్యాధికారి చైతన్య అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ టైగర్ దోమల వల్ల డెంగ్యూ వ్యాధి వస్తుందని జ్వరం, తలనొప్పి, చలి, కళ్ల ఎర్రబడటం, వంటి లక్షణాలతో పాటు రక్త కణాలు తగ్గిపోతాయన్నారు ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ బాలాజీనాయక్, హెల్త్ అసిస్టెంట్లు శ్రీనివాస్ సత్యనారాయణ, చలపతి, ఏఎన్ఎం ఆశాలు పాల్గొన్నారు.



స్నేహితుని వైద్యం కోసం ఆర్థికసాయం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

చిన్ననాటి స్నేహితుడు కాదునూరి సతీష్ అనారోగ్యంతో బాధ పడుతుండగా పూర్వ విద్యార్థులు గురువారం ఆర్థిక సహాయం అందించారు. కేసముద్రం మండల కేంద్రంలోని గీతాంజలి హైస్కూల్లో 1999-2000 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన ఇనుగుర్తి గ్రామానికి చెందిన కాదునూరి సతీష్ ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. విషయం తెలుసుకున్న ఆయన స్నేహితులు ఇనుగుర్తికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఆయన తల్లిదండ్రులకు స్నేహితుల సహకారంతో రూ. పదివేలు అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, కొండ్రెడ్డి యాకూబ్ రెడ్డి, తాటికొండ శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ చేపట్టాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ వెంటనే చేపట్టాలని రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు, రాష్ట్ర సర్కిల్ కమిటీ సభ్యులు మంగు జయప్రకాష్ డిమాండ్ చేశారు. గురువారం నియోజకవర్గ కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ మల్టీ జోన్ 2లోని జిల్లాల పంచాయితీరాజ్ ఉపాధ్యాయులు జీహెచ్ఎం పదోన్నతులు తక్షణమే చేయ్యాలని, గతేడాది ఫిబ్రవరిలో మొదలైన ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీల ప్రక్రియ వెంటనే చేపట్టాలని, తద్వారా సుమారు వెయ్యి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పోస్టుల భర్తీతో, 2024-25 విద్యా సంవత్సరం బోధన, పర్యవేక్షణ, సజావుగా సాగడానికి వీలుంటుందని అన్నారు. కేవలం విద్యాశాఖ అలసత్వం వల్లనే ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, రానున్న విద్యా సంవత్సరం పాఠశాలలు పునఃప్రారంభించడానికి ముందే ఈ ప్రక్రియ చేపట్టాలని అన్నారు.

ఘనంగా జెడ్పీ చైర్మెన్ పుట్ట మధు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని నియోజకవర్గ బహుజన బాంధవుడు, నిరంతర శ్రమజీవి, నిత్యం ప్రజల కోసం పరితపించే మహోన్నత వ్యక్తి మంథని మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా జెడ్పీ చైర్మెన్ పుట్ట మధుకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన తాడిచర్లలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్ దహన సంస్కారానికి ఆర్థిక సాయం

- జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత, సీడీపీఓ మల్లీశ్వరి



నవతెలంగాణ-తాడ్వాయి

తాడ్వాయి మండలంలోని కాటాపూర్ అంగన్‌వాడీ సెంటర్-3 అంగన్‌వాడీ టీచర్ రడం సుజాత హత్యకు గురై మృతిచెం దిన విషయం విధితమే. కాగా గురువారం సుజాత దహన సంస్కా రాల నిమిత్తం జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత, సీడీపీఓ మల్లీశ్వరితో కలిసి రూ.20వేల ఆర్థిక సహా యం అందజేసి మానవత్వాన్ని చాటుకునారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. సుజాత కుటుంబ పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మృతురాలి బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

వేగవంతంగా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

- భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

యాసంగి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వ్యవసాయశాఖ, సహకారశాఖ, తూనికలు కొలతలు, మార్కెటింగ్, డీఆర్డీఏ పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ, రైస్ మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా117 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 16 వేల 500 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు. వాతావరణంలో మార్పుల వల్ల అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి పాడవకుండా తగు రక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. ఇప్పటివరకు 3వేల టార్పాలిన్‌లు కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేసినట్టు తెలిపారు. మాయిచ్చర్ మిషన్లను కూడా అందించామని తెలిపారు. వర్షం వల్ల ధాన్యం తడిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తల పై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. కొనుగోలుకు సంబంధించి ఏ రోజుకారోజు డాటా ఎంట్రీ చేయాలని, రిజిస్టర్స్ నిర్వహించాలని సూచించారు. డాటా ఎంట్రీ చేయని కొనుగోలు కేంద్రాలకు షోకాజ్ నోటీస్‌లు జారీ చేయాలన్నారు. రెండు రోజుల్లోగా ఓపీఎంఎస్‌లో డాటా ఎంట్రీ పూర్తి చేయాలని ఆదేశించారు. వరి కోతలు మొదలైనందున ఎక్కువ మొత్తంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అన్నారు. 17 శాతం తేమ ఉండేటట్లుగా చూసుకోవాలని, తాలు, మట్టి పెల్లలు లేకుండా చూసి ధాన్యంను మిల్లులకు తరలించాలని తెలిపారు. రాబోయే 15 రోజులు కీలకమని, ఇంకా సుమారు 45 వేల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రావొచ్చని అన్నారు. రైతుల వద్ద ధాన్యం ఆరబెట్టడానికి స్థలం లేక పోతే కొనుగోలు కేంద్రాలకు తరలించి వాటిని టార్పాలిన్ల తో కప్పుకోవాలని అన్నారు. ఎత్తైన ప్రదేశాలలో ధాన్యాన్ని ఆరబెట్టాలని, రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టడం వల్ల వర్షం వస్తే తరలించడం ఇబ్బందిగా ఉంటుందన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాలలోరైతులతో వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వాతావరణశాఖ సూచనలు రైతులకు ఇవ్వాలన్నారు. వరి కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం వివరాల నివేదికలు తనకు అందించాలన్నారు. ఏదైనా సాంకేతిక సమస్య తలెత్తితే పైఅధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి విజయ్ భాస్కర్, డీఆర్డీఓ నరేష్, పౌర సరఫరాల అధికారి నర్సింగరావు, జిల్లా సివిల్ సప్లై సంస్థ మేనేజర్ రాఘవేందర్, తూనికలు కొలతల శాఖ అధికారి శ్రీలత, మార్కెటింగ్ శాఖ అధికారి కనక శేఖర్, రైస్ మిల్లర్లు, సంఘం సభ్యులు, కొనుగోలు కేంద్రాల ఇన్‌ఛార్జిలు, తదితరులు పాల్గొన్నారు.

స్థల సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలి

భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

సోలార్ ప్లాంట్ నిర్మాణానికి స్థల సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తహసీల్దార్లను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశపు హాల్‌లో సోలార్ ప్లాంట్ నిర్మాణానికి స్థల సేకరణ, మహాదేవపూర్ - సిరంచి జాతీయ రహదారి నిర్మాణానికి సీఏ ల్యాండ్, మీ సేవా కేంద్రాల దరఖాస్తులు, ధరణి సమస్యల పరిష్కారంపై సమీక్ష సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. అన్ని మండలాల్లో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన భూమిని పరిశీలించాలని సూచించారు. మీ సేవా ద్వారా వచ్చిన దరఖాస్తులు సత్వర పరిష్కరించాలన్నారు. మీ సేవ నిర్వాహకులు ప్రభుత్వం సూచించిన మేరకే నామ మాత్రపు రుసుం తీసుకోవాలని, అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధరణి పెండింగ్ దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మహాదేవపూర్ - సిరంచి జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన అటవీ భూమికి బదులుగా ప్రభుత్వ భూమి అప్పగించాల్సి ఉందని అన్నారు. తహసీల్దార్లు గుర్తించిన భూములను అటవీ, ఆర్అండ్‌బి అధికారులు సర్వే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మంగీలాల్, ఈడీఎం శ్రీకాంత్, అన్ని మండలాల తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల పునర్ ప్రారంభం నాటికి...

ఏక రూప దుస్తులు పంపిణీ చేయాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-మల్హర్‌రావు/మహాదేవపూర్

పాటశాలల పునర్ ప్రారంభం నాటికి విద్యార్థులకు ఏకరూప దుస్తులు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పంపిణీ జరిగేలా చూడాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం కాటారం మండల కేంద్రంలోని మహిళ సమాఖ్య భవనంలో జీవన జ్యోతి మండల సమాఖ్య మహిళ సంఘ సభ్యులు కుడుతున్న విద్యార్థుల ఏక రూప దుస్తుల కుట్టు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మండలం లోని మొత్తం 49 మండల పాఠశాలలకు గాను 901మంది బాలురు, 988 మంది బాలికలతో కలిపి మొత్తం 1889 విద్యార్థులకు 3,878 యూనిఫామ్‌ల తయారీకి జీవన జ్యోతి మండల సమాఖ్య సభ్యులకు ఇచ్చామన్నారు. జూన్ 12 నుండి పాఠశాలలు పునర్ ప్రారంభం కానున్న నేపథ్యంలో జూన్10 వ తేదీ లోపు యూనిఫార్మ్‌లు అందించాలని అన్నారు. ఈ సందర్భంగా యూనిఫామ్‌ల తయారీ విధానాన్ని, బట్ట నాణ్యతను పరిశీలించి మహిళా సమాఖ్య సభలకు శుభాకాంక్షలు తెలిపారు. డీఆర్డీఓ నరేష్, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ బాబు, ఎంపీఓ ఉపేంద్రయ్య, యూనిఫామ్ కుట్టు శిక్షకురాలు వనిత, జీవన జ్యోతి మండల సమాఖ్య సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా కాటారం మండలంలోని పోతులవాయి, బయ్యారం గ్రామాల్లో ఎంపీపీఎస్ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. జూన్12న పాఠశాలలు ప్రారంభం అవుతాయని, అభివృద్ధి పనులను పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే 20 శాతం నిధులు వీఓ, వీఏఓ జాయింట్ అకౌంట్‌లో జమ చేశామని అన్నారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేసి అంచనా వ్యయాన్ని సంబంధిత ఎంపీడీఓలకు అందజేయాలని తద్వారా మిగిలిన మొత్తాన్ని మీ బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని సూచించారు. ఎంపీడీఓ బాబు, పంచాయతీరాజ్ డీఈ సాయిలు, రెండు గ్రామాల వీఓలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో రెండు గేదెలు మృత్యువాత



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

విద్యుత్‌ఘాతంతో రెండు గేదెలు మృత్యువాత పడిన ఘటన భూపాలపల్లి మండలంలోని పంబాపూర్ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. బాధితులు శాదం వెంకన్న, చింతకాయల కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. రోజు మాదిరిగానే బుధవారం మేత మేయడానికి పశువుల మందలోకి తోలారు. సాయంత్రం వరకు ఇంటికి రాకపోవడంతో ఆచూకి కోసం వెతికారు. అయినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. గురువారం ఉదయం గ్రామానికి చెందిన రైతు ఎల్లముల ఐలుమల్లు పొలం వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తీగలు తగిలి విద్యుద్ఘాతంతో మృత్యువాతపడ్డాయి. పశు వైద్యాధికారికి సమాచారమివ్వగా గ్రామ పెద్దల సమక్షంలో పోస్టుమార్టం నిర్వహించారు. విద్యుద్ఘాతంతో గేదెలు మృతిచెందినట్టు నిర్ధారించి విద్యుత్ అధికారులకు నివేదిక పంపారు. శాదం వెంకన్నకు చెందిన గేదె విలువ రూ.1,15,000, చింతకాయల కిరణ్‌కు చెందిన గేదె విలువ రూ. 95,000 ఉంటుందని బాధితులు తెలిపారు. తమ గ్రామంలో గేదెల విత్తనం కోసం పెంచుకుంటున్న రెండు గేదెలు మృతిచెంది ఆర్థిక నష్టం వాటిల్లిందని, తమకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆర్థికంగా ఆదుకోవాలని బాధితులు కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ -తాడ్వాయి

తాడ్వాయి మండలంలోని ఊరట్టం గ్రామపంచాయతీ పరిధిలోని జంపంగవాయి (కొత్తూరు) గ్రామానికి చెందిన గజ్జల సంతోష్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని గురువారం ఊరట్టం మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు గొంది శ్రీధర్ ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం, రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. సంతోష్ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ కమటీ అధ్యక్షులు గజ్జల మహేష్, సీనియర్ నాయకులు గజ్జల రాంబాబు, సోలం మధు, మాజీ ఎంపిటిసి సోలం వెంకటేశ్వర్లు, నవీన్, సోమయ్య సాగర్, సమ్మక్క, రాములు, తదితరులు పాల్గొన్నారు.



కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

- ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నవతెలంగాణ - ములుగు

రైతులకు కల్తీ విత్తనాలు అమ్మినా, రైతులను మోసం చేసినా సహించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర, డీఎస్పీ రవీందర్‌తో కలిసి జిల్లాలోని విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల డీలర్లకు విత్తన చట్టంపై అవగాహన కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో వ్యవసాయ, పోలీసుశాఖ, జిల్లాలోని విత్తన డీలర్లు సమన్వయంగా పనిచేస్తూ నకిలీ, కల్తీ విత్తనాలు సరఫరా కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాకాలం నాట్లు వేసే సమయం లో రైతులందరు విత్తనాల విషయంలో అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే వ్యవసా యాధికారులను సంప్రదించాలని అన్నారు. గ్రామస్థాయిలో రైతులకు నాణ్యమైన విత్తనాల కొనుగోలుపై రైతు వేదికల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టి, ఆకస్మిక తనిఖీలు చేపట్టాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే షాపు యజమానులపై చర్యలు తీసుకోవడంతోపాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జిల్లాలో కల్తీ విత్తనాల విక్రయాలకు ఆస్కారం లేకుండా అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు పాటించాలని సూచించారు. జిల్లా పోలీస్ శాఖ, వ్యవసాయశాఖ అధికారులతో టాస్క్‌ఫోర్స్ బృందాలు ఏర్పాటు చేస్తున్నామని విస్తృత తనిఖీలు నిర్వహిస్తామని అన్నారు. డీలర్లందరూ స్టాక్‌బోర్డు, స్టాక్ రిజిస్టర్ విధిగా నమోదు చేయాలన్నారు. సీడ్ డీలర్లు సైతం సీడ్ సర్టిఫికేషన్ ఉన్న విత్తనాలు మాత్రమే కొనాలని, రైతులు కొనుగోలు చేసిన ప్రతి మందులు, విత్తనాలు, పురుగు మందులకు దుకాణదారులు రశీదు అధించాలన్నారు. కాల పరిమితి అయిపోయిన పురుగుమందులు విక్రయించినా, పీసీలు లైసెన్స్‌లో పొందుపరచకుండా స్టాక్ అమ్మినా, రైతులకు రసీదులు ఇవ్వకపోయినా, దుకాణదారులు రికార్డులు సక్రమంగా నిర్వహించకపోయినా, లేబుల్స్ సక్రమంగా లేకుండా అమ్మితే రూ.10000 నుంచి రూ.50వేల జరిమానాతోపాటు 1 నెల నుండి ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఏడి కే శ్రీపాల్, ఏటూరునాగారం ఏడీ ఎన్ శ్రీధర్, జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారులు, సీడ్ డీలర్స్, పురుగు మందుల దుకాణదారులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ టీచర్ సుజాత హత్య ఘటన

వీడనున్న మిస్టరీ...

పకడ్బందీగా వ్యవహరిస్తున్న తాడ్వాయి పోలీసులు





నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని కాటాపూర్ 3వ అంగన్‌వాడీ సెంటర్ టీచర్ రడం సుజాత హత్య ఘటన సంచలనంగా మారింది. అనేక అనుమానాలు వ్యక్తం కావడంతో ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ ఆదేశాల మేరకు పస్రా సీఐ శంకర్, తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి విచారణ చేపట్టి సమగ్ర దర్యాప్తు చేపట్టగా పలు అంశాలు వెలుగు లోకొచ్చాయి. హత్యకు సంబంధాలున్న సరిహద్దు ఏటూర్‌నాగారం మం డలానికి చెందిన ఇద్దరు, మరొకరు కలిపి ముగ్గురిని పోలిస్ స్టేషన్‌లో విచారిస్తున్నట్టు తెలిసింది. దీంతో అంగన్‌వాడీ టీచర్ సుజాత మృతి పట్ల మిస్టరీ వీడనుంది. నేడోరేపో మీడియా ఎదుట వివరాలు వెల్లడించేం దుకు పోలీసు ఉన్నతాధికారులు రంగం సిద్ధం చేసినట్టు సమాచారం.

హత్య జరిగిన అతి తక్కువ సమయంలోనే 12 గంటల లోపు పూర్తి సమాచారం సేకరించారు. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పస్రా సీఐ శంకర్, తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి నిర్విరామ కృషి చేశారు. హత్య జరిగిన బుధవారం సాయంత్రం కాటాపూర్ మూడో సెం టర్ కేంద్రాన్ని, ఘటన ప్రదేశంలో సమస్యలను అక్కడి పరిస్థితులను పరిశీలించి విచారణ చేపట్టారు. అన్నారం పెట్రోల్ బంక్ సిసి కెమెరాల ఫుటేజీల ఆధారంగా, ఫోన్ కాల్ హిస్టరీ ఆధారంగా ఎటునాగారం మం డలం రొయ్యూరు గ్రామానికి చెందిన ఇద్దరిని, మరొకరిని స్టేషన్‌కు తీసు కొచ్చి విచారిస్తున్నారు. చనిపోయిన రోజు, ముందు రోజు, మృతి చెందిన తర్వాత ఏం జరిగింది అన్నదానిపై అడిగి తెలుసుకుంటున్నారని సమాచారం. ఏది ఏమైనా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీస్ బలగాలతో తాడ్వాయి పోలీసులు పకడ్బందీగా వ్యవహరిస్తుండంతో కేసు మిస్టరీ వీడనుందని పలువురు చర్చించుకుంటున్నారు.

డెంగ్యూ నివారణ పట్ల అవగాహన కల్పించాలి : డీఎంహెచ్ఓ మధుసూధన్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రాబోయే వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, డెంగ్యూ నివరాణ పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్ఓ మధుసూదన్ అన్నారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పురపాలక సంఘం కార్యాలయంలో ప్రపంచ డెంగ్యూ నివారణ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలోని మున్సిపాలిటీ పరిధి అన్ని వార్డుల్లో కమ్యూనిటీ సెంటర్లలో గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ప్రజలతో మమేకమై అన్ని విభాగాలలో రెవెన్యూశాఖ మున్సిపాలిటీ పరిధి ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలన్నారు. ఎక్కువ కాలం నిల్వ ఉన్న వస్తువులను నివాస పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అన్నారు. విధిగా డ్రైనేజీ కాలువలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచింఆచరు. తద్వారా వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. అసిస్టెంట్ డైరెక్టర్ నాగయ్య, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోహిణి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సీహెచ్ రాజయ్య, మాస్ మీడియా అధికారి కె శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో...



నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలం అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ రామారావు ప్రజలకు అవగాహన కల్పించి మాట్లాడారు. డెంగ్యూ నివా రణకు మాక్‌ఎలీసా పరీక్ష ఉత్తమమైందని, డెంగ్యూ వ్యాప్తి చెందకుండా ప్రజలు బాధ్యతగా పరిశుభ్రత పాటించాలన్నారు. దోమల నివారణకు ఇంటి కిటికీలకు జాలీలు ఏర్పాటు చేసుకోవడం, దోమతెరలు వాడడం వంటివి పాటించాలన్నారు. వైద్యాధికారి పూనెం రామారావు, డాక్టర్ నిహారిక, హెల్త్ సూపర్వైజర్ ఎండి మాసుక్ ఆలీ, నిర్మల మేరీ, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ల్యాబ్ టెక్నీషియన్ సుధాకర్, ఏఎన్ఎంలు సుజాత, కనకదుర్గ, శైలజ, పద్మ, బ్యూల, శ్రీలత, పుష్ప, ఆశాలు, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు

కాళేశ్వరంలో డాక్టర్ సుస్మిత ఆధ్వర్యంలో...

మహదేవపూర్ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం పరిధి కాళేశ్వ రంలో వైద్యాధికారిని సుస్మిత ఆధ్వర్యంలో గురు వారం జాతీయ డెంగ్యూ నివా రణ దినోత్సవ అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డారు. ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలన్నారు. డాక్టర్ రమ్య పిహెచ్ఎన్ నీరజ, హెల్త్ సూపర్వైసర్ సమ్ము, హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమ ణయ్య, స్టాఫ్ నర్స్ కీర్తి, స్వరూప, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్, ఏఎన్ఎం రాజ మణి, డీఈ ఓ వెంకటేష్, ఆశా వర్కర్లు శ్రీలత, సుశీల, తిరుపతమ్మ పాల్గొన్నారు.





డెంగ్యూని నివారిద్దాం : డీఎంహెచ్ఓ అప్పయ్య

నవతెలంగాణ -ములుగు

సమాజంతో అందరం మమేకమై డెంగ్యూని నివారిద్దామని ములుగు డీఎంహెచ్ఓ అప్పయ్య అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జిల్లా జనరల్ ఆస్పత్రి వద్ద జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ... తీవ్రమైన వేడితో కూడిన జ్వరం, భరించలేని తలనొప్పి, కనుగుడ్లు కదిపితే నొప్పి రావడం, చర్మంపై దద్దుర్లు, జ్వరం ఆగకుండా మూడు నుండి ఐదు రోజులు ఉండటం, కండరాలు , కీళ్ల నొప్పులు తదితరవి డెంగ్యూ లక్షణాలని తెలిపారు. ఇలాంటి లక్షణాలు ఉన్న వారు సమీప ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి చికిత్స పొందాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు పాటించాలని అన్నారు. అనంతరం వైద్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేపించారు. ప్రోగ్రాం ఆఫీసర్‌లు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రవీందర్, డాక్టర్ పవన్ కుమార్, కార్యాలయ సిబ్బంది డెమో తిరుపతయ్య, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ దుర్గారావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సంపత్ రావు, హెల్త్ ఎడ్యుకేటర్స్ సంపత్, భాస్కర్, రాయినిగూడెం పీహెచ్‌సీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

డెంగ్యూ పట్ల అవగాహన ఉండాలి



నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

ప్రతి ఒక్కరూ డెంగ్యూ పట్ల అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ సరళ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ డెంగ్యూ నిర్మూలన దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమల వృద్ధిని అరికట్టొచ్చని అన్నారు. అన్ని గ్రామాల్లో ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. డెంగ్యూ లక్షణాలను త్వరగా గుర్తించి జాగ్రత్తపడితే ఎలాంటి ప్రమాదం ఉండదన్నారు. అనంతరం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. సిబ్బంది సునిత, భిక్షపతి, స్టాఫ్ నర్సులు సరిత, కల్పన, ఏఎన్ఎం శ్రీలత, జ్యోత్స్న, ఆశాలు సుమలత, స్వరూప, కవిత, లావణ్య, భారతి తదితరులు పాల్గొన్నారు.

ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి : జిల్లా ఉపాధ్యాయ జాక్

నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం బూర్గుపేట ఆశ్రమ పాఠ శాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ కొత్తగూడెం-భద్రాద్రి జిల్లాలో ఎన్నికల విధుల్లో ఉండి బ్రెయిన్ స్ట్రోక్‌కి గురై హైదరాబాద్ లో చికిత్స పొందుతున్న పోరిక మధుకుమార్‌కు ఎక్స్ గ్రేషియా చెల్లించి మెరుగైన చికిత్స అందించుటకు తగిన చర్యలు తీసుకోవాలని ములుగు ఉపా ధ్యాయ సంఘ జాక్ నాయకులు కోరారు. గురువారం భద్రాద్రి కొత్త గూడెం జిల్లా కలెక్టర్‌కు సంబంధిత లేఖను జిల్లా ఆడిషినల్ కలెక్టర్ వేణుగోపాల్(రెవెన్యూ)కు అందజేశారు. ఎస్టీయు ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ళ మధుసూదన్, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు హటకర్ సమ్మయ్య, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొప్ప సమ్మారావు, టీఆర్టీఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పోరిక సర్వన్ కుమార్, ఆజ్మీర రాజు, తదితరులు పాల్గొన్నారు.



నిరంకుశ ప్రభుత్వాలకు గుణపాఠం తప్పదు

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు

ప్రబీర్ పురాకాస్థ బుక్ లేట్ ఆవిష్కరణ

నవతెలంగాణ-భూపాలపల్లి

నిరంకుశ ప్రభుత్వాలకు గురపాటం తప్పదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో పార్టీ జిల్లా కమిటీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రబీరు పురకాయస్థకు సంబంధించిన బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బందు సాయిలు మాట్లాడుతూ... న్యూస్ క్లిక్ ఎడిటర్ ప్రబీరు పురకాయస్థకు మోడీ సర్కారు గత ఏడు నెలలుగా ఊపా చట్టాన్ని ఉపయోగించి అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టిందన్నారు. ప్రభీరు అరెస్టును నిరసిస్తూ దేశవ్యాప్తంగా అనేక విధాలుగా ఆందోళన పోరాటాలు జరిగాయన్నారు. ఆయనను వెంటనే విడుదల చేయాలని పోరాటాలు చేసినా బీజేపీ మోడీ సర్కార్ పట్టనట్టు వ్యవహరించడం తగదన్నారు. ఢిల్లీ పోలీసులు, ఈడీ, మోడీ సర్కారు మాటలకు తలొగ్గి ప్రబీర్‌ను అరెస్టు చేసి జైల్లో పెట్టడం అక్రమమని అన్నారు. తక్షణమే ఆయనను విడుదల చేయాలంటూ సుప్రీంకోర్టు జోక్యం చేసుకుందన్నారు. సుప్రీంకోర్టు తీర్పును సీపీఐ(ఎం), సీపీఐ(ఎం) అనుబంధ ప్రజా సంఘాలు హర్షిస్తున్నాయన్నారు. ఇది ప్రజా వ్యతిరేక విధానాల అనుసరించే నిరంకుశ ప్రభుత్వాలకు చెంపపెట్టు లాంటిదని అన్నారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు కవులు, కళాకారులు, ప్రజా సంఘాలు, మేధావులు ఐక్య ఉద్యమాలు నిర్వహించి ప్రభుత్వ విధానాల్ని వెనక్కి తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు శేఖర్, మహేందర్, శ్రీకాంత్, మాత, ఆరక్క, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 6

సమగ్ర తెలుగు దినపత్రిక

జయశంకర్ ములుగు - భూపాలపల్లి

శుక్రవారం మే 17, 2024 www.navatelangana.com

'తునికాకు పెండింగ్ బోనస్ చెల్లించాలి'

నవతెలంగాణ-మహాదేవపూర్



పెండింగ్‌లో ఉన్న తునికాకు బోనస్ వెంటనే చెల్లించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సూదుల శంకర్, పొలం రాజేందర్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ... తునికాకు కట్ట రేటు, కల్లేదార్ కమిషన్ పెంచి, అనేక సంవత్స రాలుగా పెండింగ్ ఉన్న బోనస్‌ను వెంటనే చెల్లించాలన్నారు. తునికాకు సేకరణ జరుగుతున్న నేపథ్యంలో జిల్లాలతోపాటు మారుమూల గిరిజన మండలాలకు తునికాకు 50 ఆకుల కట్టకు రూ.3 చెల్లిస్తామని ప్రభుత్వం పేర్కొవడం సరి కాదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఆ రేటు సరిపోవడం లేదని అన్నారు. 50ఆకుల కట్టకు కనీసం రూ.5 చెల్లించాలని అన్నారు. తునికాకు సేకరణదారులకు 2016నుండి ఇప్పటి వరకు పెండింగ్ బోనస్ అందలేదని ఆరోపించారు. వెంటనే బోనస్‌ను నేరుగా గానీ, ఖాతాలలో గాని జమ చేయాలని డిమాండ్ చేశారు.

ఎన్నికల నియమావళిని పాటించాలి

జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ- ములుగు



వరంగల్- ఖమ్మం- నల్లగొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల నియమావళిని పాటించాలని జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఇతర ఎన్నికల మాదిరిగానే ఎమ్మెల్సీ ఎన్నికలకు సైతం ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఒకేలా ఉంటుందని అన్నారు. అభ్యర్థులు వారి ప్రచారంలో కులం, మతం, ఎదుటి వ్యక్తులను దూషించడం, ప్రార్థనా స్థలాలలో ప్రచారం వంటివి చేయకూడదని అన్నారు. ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురి చేయవద్దని, ముందస్తు అనుమతి లేకుండా ఇతరుల ఇండ్ల గోడలపై రాతలు రాయటం, హోర్డింగులు ఏర్పాటు చేయడం వంటివి చేయవద్దని సూచించారు. ర్యాలీలు ఇతర వాటికి తప్పనిసరిగా ముందస్తు అనుమతులు తీసుకోవాలని అన్నారు. ప్రజలకు సాధారణ జీవన పరిస్థితులకు ఆటంకం కలిగించవద్దని, ఎవరిని భయపెట్టకూడదని, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో ఇచ్చే రాజకీయ ప్రకటనలకు ముందస్తు అనుమతి తీసుకోవాలని అన్నారు. జిల్లాలలో ప్రచారం నిర్వహిస్తే ఏఆర్వో ములుగు ఆర్డీఓ ద్వారా అనుమతులు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఏదైనా ఫిర్యాదులు ఉంటే 1950లో తెలియజేయాలన్నారు. మద్యం, నగదు వంటివి ఎక్కడైనా పంపిణీ చేస్తే సి- విజిల్ ఆప్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చని అన్నారు. జిల్లాలో 17 పోలింగ్ కేంద్రాల పరిధిలో 6587 మంది పురుషులు, 3712 మంది మహిళలు మొత్తం 10299 మంది పట్ట భద్రులు ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. జిల్లాలో 7 సెక్టార్లు, 7రూట్‌లలో విభజించి, జిల్లా వ్యాప్తంగా 17 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. పోలింగ్ బ్యాలెట్ జంబో బాక్సులు 17సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో అభ్యర్థుల ఖర్చుకు పరిమితి లేకున్నప్పటికీ తప్పనిసరిగా అభ్యర్థులు లెక్కలను నిర్వహించాలని, ఎన్నికల విధులలో ఉండే ఉద్యోగులకు మాత్రమే పోస్టల్ బ్యాలెట్ ఉంటుందని తెలిపారు.

గిరిజనుల పొట్ట కొడుతున్న ఇసుక క్వారీ యజమాన్యం

నవతెలంగాణ-పలిమెల



గిరిజనులకు పని కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇసుక క్వారీలలో బుల్డోజర్లు లేకుండా గ్రామస్తులతోనే ఇసుక లోడింగ్ చేయించడానికి ఆదేశాలు జారీ చేసింది. కానీ, ఆ ఆదేశాలను బేఖాతర్ చేస్తూ ఇసుక క్వారీ యజమాన్యం పెద్దపెద్ద డోజర్లతో ఇసుక లోడింగ్ చేస్తూ గిరిజనుల పొట్ట కొడుతోంది. దీంతో గురువారం బీజేపీ మండల అధ్యక్షుడు కోయల్‌కార్ నిరంజన్ గ్రామస్తులతో కలిసి ఇసుక లోడింగ్‌ను అడ్డుకుని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నిరంజన్ మాట్లాడుతూ... గిరిజన ప్రజలకు జీవనోపాధి లేకుండా డోజర్లతో ఇసుక డంపింగ్ చేయడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై టీఎస్ఎండీసీ పీఓపీ, రెవెన్యూ అధికారులకు ఫోన్ ద్వారా సమాచారమిచ్చేందుకు ప్రయత్నిస్తే స్పందిచ లేదని ఆరోపించారు. కొత్తగా మొదలైన ఇసుక క్వారీలలో ప్రారంభం నుండే ఇలా అవకతవకలకు పాల్పడితే రాబోయే కాలంలో ఏ స్థాయిలో వీళ్ల దోపిడీ ఉండబోతుందో అర్థమవుతుందని దుయ్యబట్టారు. వెంటనే గిరిజనులకు పని కల్పించి క్వారీలలో ఏర్పాటు చేసిన డోజర్‌లను వెనుకకు పంపించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకానికి దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ - ములుగు

2024-25 విద్యా సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబల్ స్కూల్స్ పథకం కింద 1వ తరగతి, 5వ తరగతిలో ప్రవేశం కల్పించేందుకు ములుగు జిల్లాకు 1వ తరగతికి (20) సీట్లు, 5వ తరగతికి (22) సీట్లు కేటాయించబడ్డాయని జిల్లా షెడ్యూల్ కులాల అభివద్ధి శాఖ అధికారి తుల రవి గురువారం తెలిపారు. షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థులు ఈ నెల 19 నుండి జూన్ 7లోపు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఆసక్తి గల తల్లిదండ్రులు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివద్ధి శాఖ ములుగు కార్యాలయం నుండి దరఖాస్తు ఫారం పొంది, పూర్తి చేసిన దరఖాస్తులను జూన్ 7 సాయంత్రం 4 గంటల లోపు ములుగు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివద్ధిశాఖ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

పంట వ్యర్థాలకు నిప్పు పెట్టొద్దు

మండల వ్యవసాధికారి సుధాకర్

నవతెలంగాణ-మల్హర్‌రావు



రబీ పంట పూర్తై ఖరీఫ్ పంట సాగుకు రైతులు సిద్ధమవుతున్న సమయంలో కొంత మంది రైతులు పొలంలో మిగిలిపోయిన కొయ్యకాలు, గడ్డిని, తదితర వ్యర్థాలను కాల్చేస్తున్నారని, అలా చేయొద్దని మండల వ్యవసాయ అధికారి సుధాకర్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పంట వ్యర్థాలను కాల్చడం వల్ల పోషకాలు నశించి, భూసారం తగ్గుతుందని, ఇది పంట దిగుబడిపై ప్రభావం చూపుతోందని అన్నారు. నేలలో కార్బన్‌తో పాటు మొక్కకు కావాల్సిన పోషకాలు ఉంటాయని, వరి కోత తరువాత పొలంలో కొయ్యకాలు, గడ్డికి నిప్పు పెట్టడంతో భూమిలో కార్బన్ శాతం తగ్గి మొక్కలకు సరిపడా పోషకాలు అందవన్నారు. ఈ పద్ధతి కొనసాగితే మరో 20ఏండ్ల తర్వాత సాగు చేసే పంటలు తెగుళ్లకు తట్టుకోలేవని శాస్త్రవేత్తలు చెబుతున్నారని అన్నారు. నేల పైభాగంలో ఉండే సూక్ష్మ క్రిములు, కీటకాలు పంటలకు మేలు చేస్తాయని, పొలంలో మంట పెడితే అవి చనిపోయి ఎనలేని నష్టం మిగులుస్తాయన్నారు. రైతులు నాటు వేసేందుకు డీ కంపోజర్‌ను నీటిలో కలిపి చల్లితే ప్రయోజనం ఉంటుంద న్నారు. వరి గడ్డిని తగలబెట్టకుండా దుక్కి దున్నేటప్పుడు నీటితో పాటు డీ కంపోజర్‌ను చల్లితే గడ్డి 20రోజుల్లో కుళ్ళి పోతుందన్నారు. భూమి గల్లబారి నెలలో పోషకాలు విడుదల అవుతాయని అన్నారు. తద్వారా పంటలకు తెగుళ్ల బారి నుంచి తట్టుకునే శక్తి అందుతుందన్నారు. డి కంపోజర్ 5 బాటిళ్ల రూ.100 చొప్పున ఆర్డర్ పై పొందవచ్చని మండల వ్యవసాయాధికారి తెలిపారు.

లోకల్ ట్రాన్స్‌ఫర్ విషయంలో జీఎం విధానం సరికాదు

ఐఎన్టీయూసీ నాయకులు జోగ బుచ్చయ్య

నవతెలంగాణ -కోల్‌బెల్ట్



భూపాలపల్లి ఏరియాలో లోకల్ ట్రాన్స్‌ఫర్స్ విషయంలో కొత్తగా జీఎంగా బాధ్యతలు చేపట్టిన హబీబ్ హుస్సేన్ విధానం సరిగా లేదని సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్య క్షులు జోగ బుచ్చయ్య ఆరోపించారు. జయశం కర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నూతన జీఎం హబీబ్ హుస్సేన్ అందరిని సమన్వయ పరు స్తానంటూ కార్మికుల మధ్య చిచ్చుపెట్టే విధంగా వ్యవ హరిస్తున్నారని ఆక్షేపిం చారు. ఏరియాలో లోకల్ ట్రాన్స్ఫర్స్ అవసరమైనప్పుడు ఎక్కువమంది ఉన్న ఏరియా నుండి తక్కువ మంది ఉన్న ఏరి యాకి ఉద్యోగులను ట్రాన్స్‌ఫర్ చేయాల్సిన సం దర్భంలో సీనియర్లను సంప్రదించి వీలుకాని సమయంలో జూనియర్లను బదిలీ చేయాల్సి ఉన్నా పట్టిం చుకోకుండా ఇష్టానుసారంగా కార్మి కులను ట్రాన్స్‌ఫర్ చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల ఏరియా వర్క్ షాప్, ఏరియా స్టోర్, ఏరియా హాస్పిటల్, కేఎల్పి ప్రాంతాల నుండి కార్మికులను సీనియర్, జూనియర్ అని పట్టించుకోకుండా ట్రాన్స్‌ఫర్ చేసిన విషయంలో పునరాలోచించా లని అన్నారు. ఇష్టారీతిగా, ఏకపక్షంగా వ్యవ హరిస్తే సహించేది లేదని హెచ్చరించారు.